
వాయిస్ ఆఫ్ ప్రజలు
TGTEL/25/A2649
# వాయిస్ టుడే
VOICE OF PRAJALU
దినపత్రిక
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
మంగళవారం, ఫిబ్రవరి 10, 2026
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## ఆర్ఎస్ఎస్ వల్లే బీజేపీకి 'అచ్ఛే దిన్'



దేశంలో బీజేపీ అప్రతిహత విజయాలకు ఆర్ఎస్ఎస్ విధానాలే కారణమని, సంఘ్ వల్లే బీజేపీకి అచ్ఛే దిన్ వచ్చాయని మోహన్ భగవత్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముంబైలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండడంతో ఆర్ఎస్ఎస్ కు అచ్ఛే దిన్ వచ్చాయన్న వ్యాఖ్యలపై భగవత్ స్పందించారు. నిజానికి బీజేపీ అధికారంలోకి రావడానికి, ఆ పార్టీకి మంచి రోజులు రావడానికి కారణం ఆర్ఎస్ఎస్ అని చెప్పారు. అయోధ్యలో రామాలయం నిర్మాణం విషయంలో సంఘ్ పట్టుదలగా వ్యవహరించడం, ఈ ఉద్యమానికి సహకరించిన పార్టీలకు ప్రయోజనం కలిగిందని పేర్కొన్నారు. దీంతోపాటు స్వయంసేవకుల కఠోర శ్రమ కూడా ఉందని భగవత్ స్పష్టం చేశారు.

# బీజేపీ తెచ్చిందేమీ లేదు..
# బీఆర్ఎస్‌కు అర్హత లేదు

## ప్రజాసంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది: సీఎం రేవంత్‌రెడ్డి

- 12 ఏళ్ల కేంద్ర పాలనలో తెలంగాణకు అదనంగా ఒక్క రూపాయి కూడా రాలేదని సీఎం విమర్శ
- కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు ఏ ఒక్క పథకానికైనా నిధులు తెచ్చారా? అని ప్రశ్న
- మున్సిపాలిటీల్లో సమస్యలకు బీఆర్ఎస్ పాలనే కారణమన్న రేవంత్‌రెడ్డి
- బీజేపీ-బీఆర్ఎస్ కాంగ్రెస్ పనితీరును పోల్చి ఓటేయాలని ప్రజలకు పిలుపు
- పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుకు ఇప్పటికీ జాతీయ హోదా ఎందుకు రాలేదని నిలదీత
- వరదలు, డ్రైనేజీ, మౌలిక సదుపాయాల్లో బీజేపీ వైఫల్యాన్ని ఎండగట్టిన సీఎం



హైదరాబాద్: పన్నెండేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రానికి అదనంగా ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అలాంటి పార్టీ ఇప్పుడు నిధులు తెస్తామని చెబితే ప్రజలు నమ్మాలా? అని ప్రశ్నించారు. కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు ఏ ఒక్క పథకం కిందనైనా తెలంగాణకు అదనపు నిధులు తీసుకొచ్చారా? అని నిలదీశారు. పదేళ్లపాటు వార్డు సభ్యుడి నుంచి ముఖ్యమంత్రి వరకూ అన్ని పదవులు అనుభవించిన బీఆర్ఎస్‌కు మరోసారి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పే నైతిక అర్హత లేదని వ్యాఖ్యానించారు. మున్సిపాలిటీల్లో ఉన్న సమస్యలకు బీఆర్ఎస్ పాలనే కారణమని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పట్టణ ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. మునిసిపల్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల పనితీరును పోల్చి చూసి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. కళ్లముందున్న గతాన్ని, రాబోయే భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రజలు తీర్పు ఇవ్వాలని పిలుపునిచ్చారు. 116 మునిసిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు జరుగుతున్న ఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొన్నదని తెలిపారు. సోమవారం సీఎం తన నివాసంలో సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్ చైర్మన్ సామా రామ్మోహన్‌రెడ్డి, టీపీసీసీ నేత నీలం మధుతో కలిసి మీడియాతో మాట్లాడారు.

### బీజేపీ ఒక్క ప్రాజెక్టు అయినా కేటాయించిందా?

'2014 ఎన్నికల ముందు మోదీ పాలమూరు సభలో రంగారెడ్డిపాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తామని చెప్పారు. 12 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ ఆ హోదా రాలేదు. ఇటీవల బీజేపీ జాతీయ అధ్యక్షుడు వచ్చారు. ఆ హామీ గురించి మాట్లాడతారేమో అనుకున్నా. కానీ దాని ఊసెత్తకుండా మోదీని చూసి ఓటేయాలని మాత్రమే చెప్పారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్ ఆదిలాబాద్‌కు వచ్చినప్పుడు ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టును 152 మీటర్ల ఎత్తులో కట్టుకునేందుకు అనుమతిస్తారని ఆశించాం. కానీ తెలంగాణ భూములు మునిగితే నష్టపరిహారం ఇవ్వలేదంటూ రాష్ట్రాన్ని

(మిగతా 2వ పేజీలో)



## హామీలతో గద్దెనెక్కి ప్రజలను గాలికి వదిలేశారు

- కేసీఆర్‌పై దాడులు చేస్తే సహించం
- మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కే ఓటు వేయాలి
- ఉమ్మడి వరంగల్‌లో కేటీఆర్ ఎన్నికల ప్రచారం

వరంగల్ : అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) తీవ్రస్థాయిలో విమర్శించారు. సోనియాగాంధీ, రాహుల్ గాంధీల మీద ఒట్టేసి ఇచ్చిన హామీలను రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక గాలికి వదిలేశారని ఆరోపించారు. అబద్ధపు మాటలు నమ్మి మళ్లీ కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రం మరోసారి ఆగమైపోతుందని హెచ్చరించారు. సోమవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని భూపాలపల్లి, పరకాల, మహబూబాబాద్ మున్సిపాలిటీల్లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌ల్లో కేటీఆర్ పాల్గొని ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల కరపత్రాన్ని ప్రజలకు చూపిస్తూ మాట్లాడారు.

### పాలన చేతకాని సీఎం

కల్యాణలక్ష్మి డబ్బులకు తోడు తులం బంగారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కేటీఆర్ అన్నారు. ప్రజలు అభివృద్ధి, సంక్షేమంపై ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక డైవర్షన్ రాజకీయాలకు దిగుతున్నారని

(మిగతా 2వ పేజీలో)

## అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి: భట్టి



- ఉద్యోగులు, మహిళలు, పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వమే గ్యారంటీ
- మధిరలో మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం వ్యాఖ్యలు



## స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాసానికి విపక్షాల ప్లాన్.. ముదురుతున్న లోక్‌సభ వివాదం

- లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి సిద్ధమైన విపక్షాలు
- ప్రధానిపై దాడి జరగొచ్చన్న స్పీకర్ వ్యాఖ్యలతో రాజుకున్న వివాదం
- 8 మంది కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్‌తో మరింత పెరిగిన రాజకీయ వేడి

## 'ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్నిప్రమాదం వెనుక రేవంత్ హస్తం'

సీఎంపై సంచలన ఆరోపణలు చేసిన హరీశ్‌రావు



## మున్సిపల్ ప్రచారానికి బ్రేక్

- సోమవారం సాయంత్రం 5 గంటలతో 'పురహోరు' ముగింపు
- సభలు, ర్యాలీలు, సోషల్ మీడియా ప్రచారానికి నిషేధం
- నిబంధనలు ఉల్లంఘిస్తే రెండేళ్ల జైలు శిక్ష
- పోలింగ్ ఏర్పాట్లపై ఎస్ఈసీ సమీక్ష




హైదరాబాద్: మున్సిపల్ ఎన్నికల్లో కీలకమైన ప్రచార దశకు సోమవారం సాయంత్రం ఐదు గంటలతో తెరపడింది. ప్రచార గడువు ముగిసిన తర్వాత ఎలాంటి సభలు, సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించడం లేదా వాటిలో పాల్గొనడం నిషేధమని రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. సినిమాలు, టెలివిజన్, ఇతర ప్రసార, ప్రచార మాధ్యమాల ద్వారా కూడా ఎన్నికల ప్రచారం చేయకూడదని హెచ్చరించింది. సంగీత విభావరులు, నాటకాలు, విందులు, ఇతర రూపాల్లో ప్రచారం చేసినా కఠిన చర్యలు తప్పవని పేర్కొంది. బుధవారం సాయంత్రం ఐదు గంటలకు పోలింగ్ ముగిసే వరకు 48 గంటల పాటు ఎన్నికల సంఘం ఆదేశాలను కచ్చితంగా పాటించాలని

(మిగతా 2వ పేజీలో)



## సాంకేతికతకు సాగిలపడొద్దు

- నేర్చుకోవడం మానేసి ఏఐపై ఆధారపడొద్దు: ప్రధాని మోదీ
- 'పరీక్షా పే చర్చా' 9వ విడత రెండో ఎపిసోడ్‌లో ప్రధాని హితబోధ
- ఏఐని గురువుగా భావించొద్దు.. అదనపు సాధనంగానే వాడాలి
- స్మార్ట్‌ఫోన్, టెక్నాలజీకి బానిసలు కావొద్దని హెచ్చరిక
- పాత ప్రశ్నపత్రాలు, పక్కా ప్రణాళికతోనే పరీక్షల్లో విజయం
- విద్యఇష్టాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచన

## కాంగ్రెస్, బీజేపీ మధ్యే మున్సిపోరు: కిషన్‌రెడ్డి

- రాష్ట్రంలో బీఆర్ఎస్ రాజకీయంగా కనుమరుగైందని వ్యాఖ్య
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే అసలైన పోటీ
- ముస్లిం ఓట్ల కోసమే రేవంత్‌రెడ్డి రాజకీయ డ్రామా : కిషన్‌రెడ్డి

గోదావరిఖని/శ్రీరాంపూర్: రాష్ట్రంలో బీఆర్ఎస్ పూర్తిగా రాజకీయంగా కనుమరుగైందని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యే అసలైన పోటీ కొనసాగుతోందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో బీజేపీ అభ్యర్థుల తరఫున సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే సింగరేణి కార్మికులకు ఇప్పటికే కోత విధించిన ఆదాయపన్నును తిరిగి చెల్లిస్తామని, భవిష్యత్‌లో పూర్తిస్థాయిలో ఆదాయపన్ను మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. సింగరేణిలో పరిస్థితులు భయానకంగా మారాయని, సంస్థ పనితీరుపై సమీక్ష జరిపిన తర్వాత అనేక అవకతవకలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. సింగరేణి నుంచి బొగ్గు, విద్యుత్ తీసుకుంటూ ప్రభుత్వాలు ఒక్క పైసా కూడా చెల్లించడం లేదని, రూ.51 వేల కోట్లకు పైగా బకాయిలు రావాల్సి ఉందని పేర్కొన్నారు. ఈ అంశాలన్నింటినీ

(మిగతా 2వ పేజీలో)



# బీజేపీ తెచ్చిందేమీ లేదు..

# బీఆర్ఎస్‌కు అర్హత లేదు



అవమానించారు. హైదరాబాద్‌లో వరదల సమయంలో బండి సంజయ్ ఆటోకు ఆటో, బండికి బండి, ఇంటికి ఇల్లు అని ప్రచారం చేశారు. ఆ మాటలు నమ్మి ప్రజలు దాదాపు 50 డివిజన్లలో గెలిపించారు. ఎన్నికల తర్వాత మీకు ఇన్సూరెన్స్ ఉంది అన్నీ వస్తాయని చెప్పడం తప్ప ఏమీ చేయలేదు. 12 ఏళ్లుగా అదనంగా ఒక్క రూపాయి ఇవ్వని వారు ఇప్పుడు నిధులు తెస్తామంటే నమ్మాలా? రాజ్యాంగ ప్రకారం స్వయంగా వచ్చే నిధులను తమ ఘనతగా చెప్పుకోవడం ఏమిటి? కేంద్రం తన విచక్షణతో రాష్ట్రానికి ఒక్క ప్రాజెక్టు అయినా కేటాయించిందా? తెలంగాణ నుంచి ఎన్నికైన 8 మంది బీజేపీ ఎంపీల్లో ఒక్కరైనా మోదీ దృష్టికి రాష్ట్ర సమస్యలు తీసుకెళ్లారా?' అని సీఎం ప్రశ్నించారు.

### ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టినట్లు మాట్లాడతారా?

'కిషన్‌రెడ్డి, బండి సంజయ్, అర్వింద్ తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీకి తాకట్టు పెట్టినట్లుగా మాట్లాడటం న్యాయమా? మూసీ నది, మెట్రో, సమ్మక్కసారక్క జాతరకు ప్రత్యేక నిధులు తెచ్చారా? వరంగల్ విమానాశ్రయానికి వందల కోట్ల విలువైన భూములు ఇచ్చాం. పక్క రాష్ట్రంలో ఆరేడు విమానాశ్రయాలు ఉంటే తెలంగాణకు ఒక్కటే ఎందుకు? ఇప్పుడు మోదీని చూసి ఓట్లు వేయాలని చెబుతున్నారు. మోరీల్లో చెత్త తీయడానికి మోదీ వస్తారా? అసదుద్దీన్‌ను భూతంగా చూపించి ఎంతకాలం మత రాజకీయాలు చేస్తారు? బీజేపీకి అసదుద్దీన్ లైఫ్‌లైన్‌గా మారారు' అని సీఎం విమర్శించారు.

### బీఆర్ఎస్‌ను యాసిడ్ పోసి కడగాలి

'ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదు. వచ్చిన వారు అభివృద్ధి కోసం కాకుండా సభను అడ్డుకోవడానికే వస్తున్నారు. సభల్లో అహంకారం, విద్వేషంతో మాట్లాడుతున్నారు. మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే వారు మునిసిపాలిటీలకు రారు, అభివృద్ధిని పట్టించుకోరు. ఇప్పుడున్న సమస్యలన్నింటికీ కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు కారణం కాదా? మూడోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు. టెలిఫోన్ ట్యాపింగ్ ద్వారా వందల కోట్లు వసూలు చేశారు. 2023 వరకు బీజేపీబీఆర్ఎస్‌లది విడదీయలేని అనుబంధం. నోట్ల రద్దు, రైతు వ్యతిరేక చట్టాలు, ట్రిపుల్ తలాక్‌కు మద్దతిచ్చారు. అందుకే కేసీఆర్, కేటీఆర్, హరీశ్ అరెస్టు కాకుండా బీజేపీ కాపాడుతోంది. బీఆర్ఎస్ అనే మొక్కను మళ్లీ మొలవనివ్వొద్దు' అని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

### మేం రెండేళ్లలో ఎన్నో చేశాం

'ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు ప్రతి నెల మొదటి తారీఖునే జమ చేస్తున్నాం. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించాం. ఆర్టీసీకి రూ.9 వేల కోట్లు చెల్లించి లాభాల బాటలోకి తీసుకొచ్చాం. రైతు రుణమాఫీ చేశాం. రైతు భరోసా కింద రూ.9 వేల కోట్లు చెల్లించాం. సన్న ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తున్నాం. పేదలకు నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. ఇల్లు కట్టుకునే వారికి రూ.5 లక్షలు అందిస్తున్నాం. 70 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలు భర్తీ చేశాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మిస్తున్నాం. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చేస్తున్నాం. వందేళ్లలో తొలిసారి బీసీ కులగణన చేశాం. ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాం. ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి. తెలంగాణ సమాజానికి ఏది మేలు చేస్తుందో ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోండి' అని సీఎం ప్రజలను కోరారు.

# హామీలతో గద్దెనెక్కి ప్రజలను గాలికి వదిలేశారు



విమర్శించారు. రెండేళ్లు గడిచినా ఒక్క హామీ కూడా సక్రమంగా అమలు చేయలేదని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి పాలనలో ఏం చేశారో చెప్పుకునే పరిస్థితి లేక కేవలం కేసీఆర్‌ను తిట్టడమే ప్రభుత్వ అజెండాగా మారిందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేయడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. కేసీఆర్‌ను అవమానించిన వారిని ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టమని హెచ్చరించారు. ఓటుకు నోటు కేసులో ఆధారాలు బయటపడకుండా ఉండేందుకే ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం జరిగిందని ఆరోపించారు.

### కాంగ్రెస్ గెలిస్తే జిల్లాలే మాయం

ప్రజలకు ప్రభుత్వం దగ్గర కావాలనే ఉద్దేశంతో కేసీఆర్ పాలనలో మారుమూల ప్రాంతాలను జిల్లాలుగా మార్చారని గుర్తు చేశారు. కలెక్టర్, అధికారులంతా ప్రజలకు దగ్గరయ్యారని చెప్పారు. కానీ ప్రస్తుత సీఎం జిల్లాలను ఎత్తేస్తామని చెప్పడం వెనక ఉద్దేశం ఏమిటో ప్రజలు గమనించాలని కేటీఆర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే జిల్లాలే ఉండవని హెచ్చరించారు.

### వెనకటి రోజులు నిజమవుతున్నాయి

వెనకటి రోజులు తీసుకొస్తానని రేవంత్‌రెడ్డి చెప్పిన మాటలు ఇప్పుడు నిజమవుతున్నాయని ఎద్దేవా చేశారు. యూరియా కోసం రైతులు చెప్పుల క్యూ పెట్టడమా, కరెంట్ లేని రాత్రులు గడపడమా వెనకటి రోజులంటే ఇదేనా అని ప్రశ్నించారు.

### కారు గుర్తుకే ఓటు

తెలంగాణలో మళ్లీ అభివృద్ధి పరుగులు పెట్టాలంటే, కాంగ్రెస్‌కు గట్టి బుద్ధి చెప్పాలంటే ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. రెండేళ్ల తర్వాత మళ్లీ ఎగిరేది గులాబీ జెండానేనని ధీమా వ్యక్తం చేశారు.

### మారుగుజ్జుకు ఆర్థిక సాయం

మహబూబాబాద్ ప్రచారానికి వస్తూ గూడూరులో కేటీఆర్ మార్గమధ్యలో ఆగి ధారావత్ వినోద్‌కుమార్ అనే మారుగుజ్జును పలకరించారు. డిగ్రీ చదివి ఖాళీగా ఉన్నాడని తెలుసుకుని చిరువ్యాపారం పెట్టుకునేందుకు రూ.2 లక్షలు ఆర్థిక సాయం చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమాల్లో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, దాస్యం వినయ్‌భాస్కర్, శంకర్‌నాయక్, చల్లా ధర్మారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాళ్లు గండ్ర జ్యోతి, మాలోతు కవిత తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ప్రచారానికి బ్రేక్

స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం నిబంధనలను ఉల్లంఘించి ప్రచారం చేస్తే రెండేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించింది. మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా వేదికల ద్వారా ఎన్నికల ప్రచారం చేసినా చర్యలు తీసుకుంటామని తెలిపింది. పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు, పార్టీ ప్రచారకర్తలు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని సూచించింది. ఈ మేరకు ఎన్నికల సంఘం కార్యదర్శి లింగ్యానాయక్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం సాయంత్రం ఐదు గంటల నుంచి బుధవారం సాయంత్రం ఐదు గంటల వరకు ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో మద్యం దుకాణాలను మూసివేయాలని ఎక్సైజ్ శాఖను ఆదేశించారు.

### పోలింగ్ ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్

బుధవారం జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీకుముదిని సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో పోలింగ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను ఆమె సమీక్షించారు. జిల్లా కలెక్టర్లు, ఎన్నికల పరిశీలకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ నెల 11న జరగనున్న ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు అన్ని విధాల సౌకర్యవంతంగా ఉండేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కమిషనర్ ఆదేశించారు. సమర్థవంతమైన కమ్యూనికేషన్ ప్రణాళికతోపాటు ఎలాంటి లోటుపాట్లు లేకుండా పోలింగ్ నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, పోలింగ్ మెటీరియల్‌తో సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు ఎస్కార్ట్ వాహనంతో మాత్రమే తరలించాలని స్పష్టం చేశారు. పోలింగ్ పూర్తయ్యాక బ్యాలెట్ బాక్సులను డీజీటీ వాహనాల్లో ఎస్కార్ట్‌తో మాత్రమే స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించాలని ఆదేశించారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల్లో చేయాల్సిన ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల వారీగా కౌంటర్ల ఏర్పాటు, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, బ్యాలెట్ బాక్సుల నిర్వహణ, రూట్ వారీగా బస్సుల ఏర్పాటు, పోలింగ్‌కు ముందు రోజు చేపట్టాల్సిన ఏర్పాట్లు తదితర అంశాలపై ఎన్నికల కమిషనర్ పలు సూచనలు చేశారు.

### నేటి నుంచే సిబ్బంది కదలిక

ఈ నెల 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బంది మంగళవారం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుంచి పోలింగ్ కేంద్రాలకు బయలుదేరనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలోని 2,996 వార్డుల్లో మొత్తం 12,993 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఎన్నికల సామగ్రి పంపిణీ కోసం 123 కేంద్రాలను ఏర్పాటు చేయగా, పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను భద్రపరచేందుకు 137 స్ట్రాంగ్ రూమ్‌లు సిద్ధం చేశారు. ఒకే విడతలో జరిగే ఈ ఎన్నికల్లో వివిధ శాఖలకు చెందిన సుమారు 20 వేల మంది సిబ్బందితో పాటు దాదాపు 25 వేల మంది పోలీసులు బందోబస్తులో పాల్గొంటున్నారు. ఈ నెల 13న 136 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు జరగనుంది. మొత్తం 8,195 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 52.43 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

# సాంకేతికతకు సాగిలపడొద్దు : ప్రధాని మోదీ

**'పరీక్షా పే చర్చా' 9వ విడత రెండో ఎపిసోడ్‌లో ప్రధాని హితబోధ**

**ఏఐని గురువుగా భావించొద్దు.. అదనపు సాధనంగానే వాడాలి**

**స్మార్ట్‌ఫోన్, టెక్నాలజీకి బానిసలు కావొద్దని హెచ్చరిక**

**పాత ప్రశ్నపత్రాలు, పక్కా ప్రణాళికతోనే పరీక్షల్లో విజయం**

**విద్యఇష్టాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచన**

**స్టార్టప్‌లకు ముందు స్పష్టమైన లక్ష్యం అవసరమన్న ప్రధాని**

న్యూఢిల్లీ: సాంకేతికత అనేది విద్యార్థులను నియంత్రించే స్థాయికి వెళ్లకూడదని, దానికి బానిసలుగా మారే పరిస్థితి తెచ్చుకోవద్దని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. నేర్చుకునే ప్రక్రియను వదిలేసి కృత్రిమ మేధ (ఏఐ)పై పూర్తిగా ఆధారపడటం ప్రమాదకరమని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ నిర్వహిస్తున్న 'పరీక్షా పే చర్చా' కార్యక్రమం 9వ విడత రెండో ఎపిసోడ్‌లో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కోయంబత్తూర్, రాయ్‌పూర్, గువాహటి, గుజరాత్‌లకు చెందిన విద్యార్థులతో ప్రధాని ముచ్చటించారు.

### ఏఐ అంటే భయపడాల్సిన అవసరం లేదు

"ఏఐ వంటి ఆధునిక సాంకేతికతలను చూసి విద్యార్థులు భయపడాల్సిన అవసరం లేదు. వాటిని అంగీకరిస్తూనే, వాటిపై పట్టు సాధించాలి. అయితే ఏఐ లేదా స్మార్ట్‌ఫోన్‌ను అత్యున్నత గురువుగా భావించొద్దు. పాఠ్యపుస్తకాల్లో ఉన్న జ్ఞానానికి ఏఐ ఒక అదనపు సహాయ సాధనంగా మాత్రమే ఉండాలి" అని మోదీ స్పష్టం చేశారు. కొంతమంది పిల్లలు స్మార్ట్‌ఫోన్‌లో చూసిన తరువాతే భోజనం చేస్తారన్న పరిస్థితిని ప్రస్తావించిన ప్రధాని.. "సాంకేతికత మన జీవితాన్ని సులభతరం చేయాలి గానీ మనపై ఆధిపత్యం చెలాయించకూడదు" అన్నారు.

### ఉద్యోగాలు మారుతాయి.. జీవితం కాదు

పాతరకం ఉద్యోగాలు క్రమంగా కనుమరుగవుతుంటే కొత్తరకం ఉద్యోగాలు నిరంతరం పుడుతూనే ఉంటాయని ప్రధాని తెలిపారు. "ఉపాధి మారవచ్చు గానీ జీవితం ఆగదు. ఎడ్లబండి నుంచి విమానయానం వరకు ప్రయాణం మారినట్టే, టెక్నాలజీతో మన ప్రయాణం మారుతోంది. భయం వదిలి కొత్త సాంకేతికతలను నేర్చుకోవాలి" అని సూచించారు.

### పరీక్షలకు పక్కా ప్రణాళిక అవసరం

పరీక్షలపై ఆందోళన చెందుతున్న విద్యార్థులకు మోదీ ప్రాక్టికల్ సలహాలు ఇచ్చారు. "పాత ప్రశ్నపత్రాలను తిరగేయండి. ప్రశ్నల తీరును అర్థం చేసుకోండి. పగలంతా పక్కా ప్రణాళికతో చదివి, రాత్రి హాయిగా నిద్రపోండి. మంచి నిద్ర ఉంటేనే పరీక్షలో ఉత్తమ ప్రతిభ చూపించగలుగుతారు" అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఇతరులతో పోల్చడం మానుకోవాలని కూడా ప్రధాని సూచించారు.

### విద్యతో పాటు ఇష్టాలకు చోటివ్వాలి

విద్యతో పాటు వ్యక్తిగత ఇష్టాలను ఎలా సమన్వయం చేసుకోవాలన్న ప్రశ్నకు ప్రధాని స్పందిస్తూ.. "ప్రతి రోజూ లేదా వారానికి ఒకసారి మీ ఇష్టమైన అంశాలకు సమయం కేటాయించండి. అయితే విద్యకు మాత్రం ఎప్పుడూ మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి" అన్నారు.

### స్టార్టప్‌లకు ముందు లక్ష్యం స్పష్టం కావాలి

స్టార్టప్‌లపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు మోదీ కీలక సూచనలు చేశారు. "ముందుగా మీరు ఏం చేయాలనుకుంటున్నారో స్పష్టత తెచ్చుకోండి. కొత్త ఆవిష్కరణలపై ఆసక్తి ఉందా? ఇప్పటికే ఉన్న సాంకేతికతకు కొత్త పరిష్కారాలా? దీనిపై స్పష్టత ఉంటే అంకుర సంస్థ ప్రారంభించాలా వద్దా అనేది తేలిపోతుంది" అన్నారు.

# 'ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్ని ప్రమాదం వెనుక రేవంత్ హస్తం'

**సీఎంపై సంచలన ఆరోపణలు చేసిన హరీశ్‌రావు**

**ఓటుకు నోటు కేసు సాక్ష్యాలు మాయం చేయడానికే ల్యాబ్ దగ్ధం అన్న ఆరోపణ**

**ప్రమాదం కాదు.. రేవంత్ డైరెక్షన్‌లో జరిగిన కుట్ర అని వ్యాఖ్య**

మెదక్: ఫోరెన్సిక్ ల్యాబ్‌లో జరిగిన అగ్ని ప్రమాదం ప్రమాదవశాత్తు జరిగినది కాదని, ఓటుకు నోటు కేసులో సాక్ష్యాలు మాయం చేయడానికే సీఎం రేవంత్‌రెడ్డి డైరెక్షన్‌లో జరిగిన కుట్రేనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు సంచలన ఆరోపణలు చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మెదక్‌లో నిర్వహించిన సభలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఓటుకు నోటు కేసులో రేవంత్‌రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని, ఆ భయంతోనే హైదరాబాద్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌ను దగ్ధం చేయించారని హరీశ్‌రావు ఆరోపించారు. జైలుకు పోకుండా ఉండేందుకే సాక్ష్యాలు మాయం చేసే ప్రయత్నం చేశారని, పోలీసుల సహకారంతోనే ఈ అగ్నిప్రమాదం జరిగిందని తీవ్రంగా విమర్శించారు. రేవంత్‌రెడ్డి రెండున్నరేళ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని, అభివృద్ధి, సంక్షేమం అన్నీ గుండు సున్నానేనని ఎద్దేవా చేశారు. మిర్యాలగూడ, భూపాలపల్లి, నిజామాబాద్‌లకు వెళ్లిన ముఖ్యమంత్రి మెదక్‌కు మాత్రం రావడానికి భయపడుతున్నారని వ్యాఖ్యానించారు. ఏడుపాయల అమ్మవారి మీద ఒట్టు వేసి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని మండిపడ్డారు. రైతు రుణమాఫీ మాట తప్పారని, రైతు బంధును ఎగ్గొట్టారని, ఎరువుల కరువును సృష్టించారని హరీశ్‌రావు ఆరోపించారు. రేవంత్‌రెడ్డి బూతులు మాట్లాడటం తప్ప ఒక్క మంచి పని కూడా చేయలేదని విమర్శించారు. మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయలేదని, రంజాన్ తోఫా ఇవ్వడం లేదని, షాదీ ముబారక్ చెక్కులు రావడం లేదని, తులం బంగారం హామీ దిక్కులేదని అన్నారు. కేసీఆర్ హయాంలో మైనార్టీ గురుకులాలు, షాదీఖానాలు ఏర్పాటు చేశారని, బీఆర్ఎస్ పార్టీని సెక్యులర్ పార్టీగా నిలబెట్టారని గుర్తు చేశారు. కేసీఆర్‌ను తిట్టితే, హరీశ్‌రావును తిట్టితే పేదల కడుపులు నిండవని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో 25 గంటల కరెంట్ ఇస్తామని చెప్పిన స్థానిక ఎమ్మెల్యే మాటలు గాలికి వదిలేశారని, ఇప్పుడు కనీసం 12 గంటల విద్యుత్ కూడా రావడం లేదని విమర్శించారు. ఆటో డ్రైవర్లు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు సహా అన్ని వర్గాలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని హరీశ్‌రావు ఆరోపించారు.

# అభివృద్ధి కొనసాగాలంటే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి: భట్టి

**ఉద్యోగులు, మహిళలు, పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వమే గ్యారంటీ**


**మధిరలో మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం వ్యాఖ్యలు**

ఖమ్మం: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే అది కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఉద్యోగుల సమస్యలపై ఆలోచించి పరిష్కారాలు తీసుకొచ్చే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. సోమవారం (ఫిబ్రవరి 9) ఖమ్మం జిల్లా మధిరలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి నెల 1వ తేదీకే ఉద్యోగుల జీతాలు జమ చేస్తున్నామని, ఉద్యోగుల సంక్షేమానికి కోటి రూపాయల ప్రమాద బీమా అమలు చేస్తున్నామని భట్టి తెలిపారు. ఉద్యోగుల కుటుంబాలకు ఎలాంటి అనర్థం జరిగినా ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఎన్ని వేల కోట్లయినా ఇస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు రూ.27 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందజేశామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. రేషన్ కార్డులతో ప్రతి కుటుంబ సభ్యుడికి 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఆ విద్యుత్ ఖర్చును లబ్ధిదారుల తరఫున ప్రభుత్వమే చెల్లిస్తోందని వివరించారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షల వరకు పెంచామని తెలిపారు. 2047 విజన్ డాక్యుమెంట్‌తో తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యమని భట్టి వెల్లడించారు.

# కాంగ్రెస్, బీజేపీ మధ్యే మున్సిపోరు: కిషన్‌రెడ్డి

ప్రధాని నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కాంగ్రెస్, గత బీఆర్ఎస్ ప్రభుత్వాలు సింగరేణిని దోచుకున్నాయని, రెండు పార్టీలకు అది ఏటీఎంగా మారిందని తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ అంటేనే కమీషన్, కరప్షన్, మోసం, దగా అని వ్యాఖ్యానించారు. ముస్లిం ఓట్ల కోసమే సీఎం రేవంత్‌రెడ్డి తన పేరును 'రేవంత్‌ఖాన్'గా మార్చుకున్నారని ఎద్దేవా చేశారు. మజ్లిస్ కనుసన్నల్లోనే కాంగ్రెస్ పాలన సాగుతోందని ఆరోపించారు. కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారని, బీఆర్ఎస్‌కు రాష్ట్ర రాజకీయాల్లో ఇక భవిష్యత్ లేదన్నారు. రామగుండం, గోదావరిఖని అభివృద్ధి కావాలంటే కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాల్సిందేనని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ హామీలు విస్మరిస్తూ ప్రజలను వంచిస్తోందని, సింగరేణిని రక్షించుకోవాలంటే కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు కర్రు కాల్చి వాత పెట్టాలని కిషన్‌రెడ్డి కోరారు.

# స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాసానికి విపక్షాల ప్లాన్.. ముదురుతున్న లోక్‌సభ వివాదం



కేంద్ర ప్రభుత్వం, ప్రతిపక్షాల మధ్య తీవ్రమవుతున్న విభేదాల నేపథ్యంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నాయి. పార్లమెంట్ సమావేశాల్లో చోటుచేసుకుంటున్న వరుస పరిణామాలు, ఇరుపక్షాల మధ్య అపనమ్మకం ముదరడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. గత గురువారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించాల్సి ఉండగా, విపక్షాల తీవ్ర నిరసనల మధ్య సభను స్పీకర్ అర్ధాంతరంగా వాయిదా వేశారు. 'ప్రధానిని లక్ష్యంగా చేసుకుని ప్రతిపక్ష ఎంపీలు ఏదో అనుకోనిది చేయొచ్చని సమాచారం అందింది' అని ఓం బిర్లా చెప్పడం వివాదానికి దారితీసింది. అంతకుముందు కొందరు మహిళా ఎంపీలు ప్లకార్డులతో ప్రధాని సీటు వద్దకు (ఆ సమయంలో ప్రధాని అక్కడ లేరు) వెళ్లారు. స్పీకర్ వ్యాఖ్యలను కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ "పూర్తి అబద్ధాలు" అని కొట్టిపారేశారు. "ప్రధాని ఇప్పుడు స్పీకర్ చాటున దాక్కుంటున్నారు... ఆయనకు ధైర్యం లేదు" అని ఆమె తీవ్రంగా విమర్శించారు. ఈ అవిశ్వాస తీర్మానంలో స్పీకర్‌కు వ్యతిరేకంగా మూడు ప్రధాన అంశాలను ప్రతిపక్షాలు హైలైట్ చేయనున్నాయి. మాజీ ఆర్మీ చీఫ్ జనరల్ ఎంఎం నరవణే రాసిన పుస్తకంలోని కొన్ని భాగాలను చదివేందుకు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి అనుమతి నిరాకరించడం మొదటిది. అదే సమయంలో కాంగ్రెస్‌ను, గాంధీ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకున్న పుస్తకాల నుంచి చదివేందుకు బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబేకు అనుమతి ఇవ్వడంపై విపక్షాలు మండిపడుతున్నాయి. నిబంధనలు ఉల్లంఘించిన దూబేపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నిస్తున్నాయి. 2020లో భారత్–చైనా సరిహద్దు వివాదంపై ఉన్న ఆ పుస్తక భాగాలను రికార్డుల్లో చేర్చాలని రాహుల్ పట్టుబట్టారు. తాను ఆ సమాచారానికి బాధ్యత వహిస్తానని లిఖితపూర్వకంగా ఇచ్చినా స్పీకర్ అంగీకరించలేదు. దీంతో సభలో తీవ్ర గందరగోళం చెలరేగింది. ఈ క్రమంలో నిరసన తెలిపిన 8 మంది కాంగ్రెస్ ఎంపీలను సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేశారు. "రాహుల్ గాంధీకి మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. దీనిపై నిరసన తెలిపితే మమ్మల్ని సస్పెండ్ చేశారు. ఇది అంత పెద్ద నేరమా?" అని సస్పెండైన ఎంపీ అమరీందర్ రాజా వారింగ్ ప్రశ్నించారు. ఈ పరిణామాలతో పార్లమెంట్‌లో రాజకీయ వేడి మరింత పెరిగింది.

# మున్సిపల్ ఎన్నికలే బీసీల రాజకీయ శక్తి ప్రతిబింబించేలా ఉండాలి

**"బీసీల ఓటు బీసీలకే" నినాదాన్ని గల్లీ నుంచి ఢిల్లీ దాకా రగిలిద్దాం**

**జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుండ్ర కుమారస్వామి**



హైదరాబాద్, ఫిబ్రవరి 09: వాయిస్ టుడే: రాష్ట్రంలో ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలు బీసీల రాజకీయ ఐక్యతను, శక్తిని చాటి చెప్పే చారిత్రక అవకాశమని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ చైర్మన్ దుండ్ర కుమారస్వామి పిలుపునిచ్చారు. బీసీ అభ్యర్థులు రాజకీయ పార్టీలకు అతీతంగా జనరల్ స్థానాల్లో పోటీ చేసి, బీసీల ఓట్లు బీసీలకే వేసుకుని తమ పవర్‌ను స్పష్టంగా చూపించాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం జాతీయ బీసీ దళ్ కార్యాలయంలో, కుల సంఘాల నేతల ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ జేఏసీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ.. "దశాబ్దాలుగా బీసీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా దోపిడీకి గురవుతున్నారు. ఈ పరిస్థితి నుంచి విముక్తి కావాలంటే రాజకీయంగా విజయ దంక మోగించాల్సిందే. మున్సిపల్ ఎన్నికలే ఆ ఆరంభానికి వేదిక కావాలి" అని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, మూడు కార్పొరేషన్లలో జరుగుతున్న ఎన్నికలను బీసీల రాజకీయ ఐక్యతకు ప్రతీకగా మార్చుకోవాలని ఆయన కోరారు. "బీసీల ఓటు బీసీలకే" అనే నినాదాన్ని గల్లీ నుంచి ఢిల్లీ దాకా వినిపిస్తూ, బీసీలు ఐక్యంగా పోరాడగలరని, ఐక్యంగా ఉన్నారని దేశానికి బలమైన సంకేతాన్ని పంపాల్సిన సమయం ఇదేనని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులను గెలిపించాలని బీసీ ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. బీసీ ఓటర్లు ఐక్యంగా ముందుకు వచ్చి, తమ ఓటు శక్తిని రాజకీయ అధికారం సాధించే దిశగా మలచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు కేవలం మున్సిపల్ ఎన్నికలు మాత్రమే కావని, రాజ్యాధికార సాధనకు దారితీసే రాజకీయ ఉద్యమానికి తొలి అడుగు కావాలని, బీసీల ఆత్మగౌరవం, స్వాభిమానం ప్రతిబింబించేలా తీర్పు రావాలని కుమారస్వామి ఆకాంక్ష వ్యక్తం చేశారు. బీసీలు ఐక్యమైతే అధికారాన్ని సాధించగలరని నిరూపించే చారిత్రక ఘట్టంగా ఈ మున్సిపల్ ఎన్నికలు నిలవాలి అని ఆయన పిలుపునిచ్చారు.

## చేవెళ్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సప్న సంతాపసభ

**అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ కోసం ఐక్యంగా పోరాడాలి : న్యాయవాదులు**




చేవెళ్ల (వాయిస్ టుడే ప్రతినిధి) : ఇటీవల దారుణ హత్యకు గురైన న్యాయవాది సప్న మనీలా సంతాప సభ చేవెళ్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. న్యాయవాదులు ఆమె చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో 'అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్' ఆవశ్యకతపై చర్చించారు. కఠినమైన రక్షణ చట్టం మాత్రమే న్యాయవాదుల ప్రయోజనాలను, ప్రాణాలను కాపాడు తుందని న్యాయవాదులు స్పష్టం చేశారు. ఈ చట్టం కోసం ఐక్యంగా పోరాడాలని వారు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల నాయకులు పులిగారి గోవర్ధన్ రెడ్డి, షమ్షుద్దీన్, అనంథసేన్ రెడ్డితో పాటు వికారాబాద్, షాద్‌నగర్, పరిగి బార్ అసోసియేషన్లకు చెందిన పలువురు న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర కీలకం.... జర బాధ్యతతో వ్యవహరించండి

**ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్జి ఎం. పరమేశ్వర్ రెడ్డి**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి ఒక్క జర్నలిస్టు తమ బాధ్యతను గుర్తెరిగి బాధ్యతతో వ్యవహరించాలని, ప్రజా సమస్యల కోసం పాలకులకు వివరించాలి కానీ ప్రజలను ఇబ్బందుల గురించి చేయవద్దని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్జి ఎం. పరమేశ్వర్ రెడ్డి అభినందించారు. జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. సోమవారం ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ప్రతినిధులు పరమేశ్వర్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వేముల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గ్యారంపల్లి శివాజీ, వర్కింగ్ ప్రెసిడెంట్ పారేల్లి సాగర్. ఉపాధ్యక్షులు ఏవి శ్రీధర్ రావు, కూకుట్ల నరోత్తం రెడ్డి, కోశాధికారి గుత్తి శేఖర్, జాయింట్ సెక్రటరీ దాస రాజు మరియు సీనియర్ జర్నలిస్టులు దొంతుల వెంకటరామిరెడ్డి, కొలనుపాక చంద్రమౌళి,పల్లా మహేందర్ రెడ్డి, కోడికంటి శ్రీనివాస్, ఎస్. ముత్యంరెడ్డి, ఓ.రమేష్, రాజులను ఆయన శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర ఎనలేనిదని తెలిపారు. పాత్రికేయులకు తాను ఎల్లప్పుడూ చేదోడు వాదోడుగా ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు నూతనంగా ఎన్నికైన ఉప్పల్ ప్రెస్ క్లబ్ కమిటీకి తన వంతు సహాయక సహకారాలు ఉంటాయని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.



## ఉప్పల్ కురుమ సంఘం భవనం ప్రారంభించిన కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

**రూ.30 లక్షలతో ఉప్పల్ కురుమ సంఘం అదనపు భవన్ నిర్మాణం**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ డివిజన్ భరత్ నగర్ లో కురుమ సంఘం అదనపు భవనం ప్రారంభించిన. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కురుమలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, ఇతర అన్ని రంగాలలోనూ రాణించాలని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కురుమల అభివృద్ధికి, సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు, కురుమ సంఘం కోసం ఏదైనా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి సైతం బీసీలకు పెద్ద పీట వేస్తున్నట్టుగా చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు చిందం వెంకటేష్ కురుమ గారు,మరియు రాష్ట్ర కార్యదర్శి గొరిగే మల్లేష్ కురుమ,ముఖ్య సలదారులు గొరిగే రమేష్ కురుమ,జన్ని రఘు కురుమ,గొరిగే ఐలయ్య కురుమ,జోన్ కార్యదర్శి కోంద్ర హనుమంతు కురుమ ,జోన్ ఉపాధ్యక్షులు గొరిగే పెద్ద మల్లేష్ కురుమ,ఉప్పల్ కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల కృష్ణ కురుమ,సల్లా ప్రభాకర్ రెడ్డి,గొరిగే బాల మహేష్ చంద్ర కురుమ బట్కిరి బీరప్ప ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మోటె నరసింహ కురుమ కొల్లు ఐలయ్య కురుమ గొరిగే మహేష్ కురుమ జన్ని వెంకటేష్ కురుమ కంకల ఎలేందర్ కురుమ గొరిగే నరసింహ కురుమ బట్కిరి ధన్ సాగర్ కురుమ. గోరిగే వెంకటేష్ కురుమ కోసిక సత్యనారాయణకురుమ బట్కిరి చంద్రశేఖర్ కురుమ శాగ రాములు కురుమ కరికే నాగరాజ్ కురుమ కరికే మహేష్ కురుమ బట్కిరి కుమార్ కురుమ మహిళా అధ్యక్షురాలు బట్కిరి మంజుల కురుమ గొరిగే నాగమణి కురుమ బండారి మంజుల కురుమ కేమిడి ఇందిర కురుమ నర్రి మహేందర్ కురుమ బాలం ఐలేష్ కురుమ పాల్గొన్నారు.

## జనగామ మున్సిపాలిటీలో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి

**- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):- జనగామ మున్సిపాలిటీలో జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రజలను కోరారు. జనగామ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో గాధరి సిద్ధిరాములు, 21వ వార్డులో కడకంచి బలమని, శ్రీనివాస్, 23వ వార్డులో బల్దా మల్లేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అన్ని వార్డుల అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం మధ్యాహ్నం ఆయా వార్డుల్లో కార్నర్ మీటింగ్స్ నిర్వహించి, భారీ ర్యాలీతో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలను ఉత్సాహపరిచి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.ర్యాలీ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, పట్టణాల అభివృద్ధి ప్రజా ప్రతినిధుల చేతుల్లోనే ఉందని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించగలిగేది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, అదే విధంగా మున్సిపాలిటీల్లో కూడా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నామని స్పష్టం చేశారు.

## జాతీయ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలీ

**- బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**




కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 9(వాయిస్ టుడే): మేడ్చల్ ఫిబ్రవరి 12 నిర్వహించనున్న జాతీయ సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని బి ఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ఆధ్వర్యంలో ఆదివారం ఆయన కార్యాలయంలో సిపిఐ నాయకులు, కార్మికులు, గోడపత్రికను ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.. కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై సమ్మెకు సంఘీభావం ప్రకటించారు.. ఈ సందర్భంగా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల సాధనకు జరుగుతున్న జాతీయ సమ్మెలో ప్రతీ కార్మికుడు బాధ్యతగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ సమ్మె కీలకమని తెలిపారు.. కార్మికవర్గం ఐక్యంగా ముందుకు సాగితేనే హక్కులు సాధ్యమవుతాయని తెలిపారు.



## శ్రీ ఉమా మహేశ్వర దేవాలయం వద్ద మహాశివరాత్రి ఏర్పాట్లు ప్రారంభం

కాచిగూడ, ఫిబ్రవరి 09: వాయిస్ టుడే : మహా శివరాత్రి సందర్భంగా కాచిగూడ డివిజన్, నెహ్రూనగర్‌లోని శ్రీ ఉమా మహేశ్వర దేవాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు డి.శ్యాంసుందర్, ఎం. కృష్ణంరాజు, వేణుగోపాల్, సత్యనారాయణ తదితరులు తెలిపారు. సోమవారం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ... గత పదిహేను రోజుల నుంచి ఆలయానికి రంగులను వేయించడం జరుగుతోందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రాంగణంలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి భక్తులు, దాతలు సహకరించాలని వారు కోరారు. ఆలయంలో జరుగుతున్న పనులను ఈ సందర్భంగా వారు పర్యవేక్షించారు. కార్యక్రమంలో కాలేరు రామకృష్ణ, కె.శ్రీనివాస్, భరత్రాజ్, రమేష్, శ్యామ్ సుందర్, నరేష్ యాదవ్, కృష్ణమూర్తి, ఆర్.శ్రీధర్, బి.గణేష్, బి.రమేష్ కుమార్, సంతోష్, వికాస్, ఉప, రోజారాణి, వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## 16న కురవి శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో మహా అన్నప్రసాద వితరణ




హైదరాబాద్,ఫిబ్రవరి 09: (వాయిస్ టుడే): కురవి భద్రకాళి సమేత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 16వ తేదీన సోమవారం మహా అన్నప్రసాద వితరణ ఉంటుందని శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి అధ్యక్షుడు షాబాద్ వెంకటేశం, ప్రధానకార్యదర్శి కాసుల వినోద్ తెలిపారు. శ్రీ వీరభద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయని ఉత్సవ కమిటి చైర్మన్ కూర రవీందర్ రెడ్డి, ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి సత్యనారాయణ తెలిపారు. అన్న ప్రసాద వితరణ ఏర్పాట్లపై సోమవారం శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ప్రతినిధులు డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే జె.రాంచందర్ నాయక్, ఉత్సవ కమిటీ చైర్మన్ కూర రవీందర్ రెడ్డి, ఆలయ ఈఓ సత్యనారాయణ, మాజీ జడ్పిటీసీ అంబటి వీరభద్రం, ఉత్సవ కమిటీ సభ్యులు కాసుల మల్లికార్జున్, ఆలయ మాజీ చైర్మన్ మేకల దామోదర్ రెడ్డి, కురవి ఎంపిడిఓ వీరబాబు, కురవి గ్రామ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విజయలక్ష్మి, తదితర అధికారులను, ప్రజా ప్రతినిధులను, కలిసి చర్చించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 4వేల మందికి పైగా అన్న ప్రసాద వితరణ ఏర్పాట్లు చేయనున్నట్లు కాసుల వినోద్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ వీరభద్రస్వామి సేవా సమితి ప్రతినిధులు మహబూబాబాద్ జిల్లా కురవి లోని కురవి శ్రీ వీరభద్ర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సేవా సమితి ప్రధాన కార్యదర్శి కాసుల వినోద్, ఉత్సవ కమిటీ సభ్యులు, సేవా సమితి ఉపాధ్యక్షులు కాసుల మల్లికార్జున్, మార్గం విజయ్ పటేల్, మించు ఆనంద్ రావు, నర్రా సాయికిరణ్, ఎం. విష్ణువర్ధన్ రావు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వ టీడీఆర్ పాలసీ దుర్మార్గం

**గృహ కొనుగోలుదారులపై మోయలేని భారం**

**పారదర్శకమైన టీడీఆర్ పాలసీను అమలు చేయాలి**

**ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం. జావేద్ లతీఫ్ డిమాండ్**



హైదరాబాద్, ఫిబ్రవరి 09:వాయిస్ టుడే: తమ రాజకీయ లబ్ది కోసం తీసుకువచ్చిన తెలంగాణ ప్రభుత్వ బదిలీ చేయగల అభివృద్ధి హక్కుల (టీడీఆర్) పాలసీ దుర్మార్గం అని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం. జావేద్ లతీఫ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. హైదరాబాద్, ఏ.ఐ.ఎఫ్.బి రాష్ట్ర కార్యాలయం నుండి విడుదల చేసిన ఒక ప్రకటనలో బిల్డర్లు, డెవలపర్లు, సామాన్య గృహ కొనుగోలుదారులకు అనవసరమైన ఇబ్బందులను సృష్టించిన టీడీఆర్ పాలసీ మొత్తం మానిప్యులేషన్‌తో కూడుకున్నదని దీనిని తీవ్రంగా వ్యతరేకిస్తున్నామని ఎం. జావేద్ లతీఫ్ తెలిపారు. ఈ విధానం ప్రజా సంక్షేమం కంటే స్వార్థ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తుందని, దీనిని వెంటనే సవరించాలని కోరారు. ఈ విధానం ప్రకారం 10 అంతస్తుల కంటే ఎక్కువ ఎత్తులో ఉన్న నివాస భవనాల బిల్డర్లు 10వ అంతస్తు పైన ఉన్న బిల్ట్-అప్ ఏరియాలో 10%కి సమానమైన టిడిఆర్ ను కొనుగోలు చేయాలన్న నిబంధన, బిల్డర్ల, డెవలపర్ల భారాన్ని పెంచుతుందని, మరియు మధ్యతరగతి గృహ కొనుగోలుదారులపై ధరల పెరుగుదల మోయలేని భారంగా మారుతుందని అన్నారు. ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం భూమిని అప్పగించే భూ యజమానులకు కొత్త టిడిఆర్ సర్టిఫికెట్లు జారీ చేయడాన్ని ప్రభుత్వం నిలిపివేయడం వల్ల, టిడిఆర్ ట్రేడింగ్ ధరలు ముఖ విలువలో 22--25% నుండి 55--60% వరకు పెరిగాయని, ఇది రియల్ ఎస్టేట్ రంగాన్ని కుంగదీసిందని చెప్పారు. రోడ్లు మరియు నీటి వనరుల వంటి మౌలిక సదుపాయాల కోసం అప్పగించిన భూమికి న్యాయమైన పరిహారంగా ఉద్దేశించిన టిడిఆర్ సర్టిఫికెట్లు సామాన్య ప్రజలకు వ్యతిరేకంగా ఆయుధంగా మారుతున్నాయని, సరస్సులు మరియు నాలాల సమీపంలోని ప్రాంతాలకు పరిహారాన్ని 200--400%కి పెంచడం సానుకూలమన్నారు. ఉన్నత వర్గాలకు అనుకూలంగా ఉండే విధానాలకు రాష్ట్ర ప్రభుత్వం విడి, బిల్డర్ల ఖర్చు పెరుగుదల నుండి గృహ కొనుగోలుదారులను రక్షించడానికి తప్పనిసరిగా పారదర్శక విధానాన్ని అమలు చేయాలనీ, హోర్డింగ్ మరియు కార్టెల్ కార్యకలాపాలపై పారదర్శక దర్యాప్తు చేయాలనీ, టిడిఆర్ జారీలను వెంటనే పునఃప్రారంభించాలని ఎం. జావేద్ లతీఫ్ డిమాండ్ చేసారు.

# గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో పార్టీ అభ్యర్థులకు మద్దతుగా మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ప్రచారం

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 9(వాయిస్ టుడే) : మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గజ్వేల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా నియమితులైన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరుపున ప్రచారం నిర్వహించారు. సోమవారం ఎన్నికల చివరి రోజు సందర్భంగా మున్సిపల్ పరిధిలోని 4వ,5వ,13వ, 15వ మరియు 16వ,18వ,19వ వార్డులలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు ళి మహమ్మద్ షరీఫ్, సారిక శ్రీనివాస్ రెడ్డి, సంతోష సత్తయ్య, నక్క సంతోష రాములు, సత్య లక్ష్మి యాదగిరి, సయ్యద్ మతిన్, మున్వర్ ఆలీ రి తరుపున జిల్లా అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి కలిసి పై వార్డులలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించి పలు వార్డులలో ఏర్పాటుచేసిన కార్నర్ మీటింగ్ లలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలోని మౌలిక వసతులు అభివృద్ధి మరియు



సంక్షేమ కార్యక్రమాలు క్రింది స్థాయికి అందాలంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి గజ్వేల్ మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కోరారు. కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అజారుద్దీన్ పుట్టినరోజు వేడుకలు

### అద్భుతమైన కానుక అందించిన అజ్జు

జూబ్లీహిల్స్ 9 ఫిబ్రవరి (వాయిస్ టుడే) జూబ్లీహిల్స్ తెలంగాణ రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ఆదివారం పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు ఆయన నివాసానికి చేరుకుని పూలమాలలు వేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్‌కు ఆయన క్రికెటర్‌గా దేశానికి సేవలందించిన కాలంలోని అపూర్వ జ్ఞాపకాలను ప్రతిబింబించే ఫోటోను అందంగా ఫ్రేమ్ చేసి బహుమతిగా అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పుట్టినరోజు కలసి వచ్చేలా కరెన్సీ నోట్లకు సేకరించి ఒక రూపాయల నుండి 500 రూపాయల వరకు ప్రతి నోట్ పై పుట్టిన తేదీ నెంబర్ తో ఫ్రేమ్ చేయించిన పిచ్ టు పవర్ అనే కాన్సెప్ట్‌తో ఒక ప్రత్యేకమైన ఫ్రేమ్‌ను అందించిన. యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వెంగళరావు నగర్ డివిజన్ అజారుద్దీన్ (అజ్జు) ..

ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి అజారుద్దీన్ తనపై చూపుతున్న ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారుడిగా దేశ గౌరవాన్ని పెంచినట్లే, ప్రజాప్రతినిధిగా మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. విద్య, ఉపాధి, సామాజిక భద్రత రంగాల్లో మైనారిటీలకు మరింత అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి సాధించడంలో మైనారిటీల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని, సమాన అవకాశాల సమాజ నిర్మాణమే తమ లక్ష్యమని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వార్లు.. టిపిసిసి జనరల్ సెక్రెటరీ .అసద్ ఉద్దీన్ శ్రీనివాస్ గౌడ్.. జూబ్లీహిల్స్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఖాలేద్. సయ్యద్ నయీమ్. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మల్లన్న స్వామి జాతర కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 9(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ డిపోచంపల్లిలో మల్లన్న స్వామి జాతర కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగరంగ వైభవంగా జరుగుతున్న మల్లన్న స్వామి జాతర కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ మహేందర్ యాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, నాయకులు రాజశేఖర్ యాదవ్, సుదర్శన్ యూత్ నాయకులు విష్ణు యాదవ్, శ్రీకాంత్ యాదవ్, గణేశ్, రాజు, శ్రీధర్, అభి, భాను, మహేష్ యాదవ్, కుమ్మరి మహేష్, శ్రీకాంత్, నవీన్ యాదవ్, మరియు స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.ద



## చేవెళ్ల మున్సిపాలిటీ గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానే : నర్సారెడ్డి భూపతి రెడ్డి

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 9(వాయిస్ టుడే): చేవెళ్ల మున్సిపాలిటీ చివరి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా 9వ వార్డు అభ్యర్థి నరసింహులు, 10వ వార్డు అభ్యర్థి శంకర్ నందిమొల్ల, 13 వ వార్డు అభ్యర్థి కాసుల రాము గౌడ్, 17వ వార్డు అభ్యర్థి కృష్ణా నాయక్, 18వ వార్డు అభ్యర్థి మంగలి కళ్యాణి యాదగిరి లకు మద్దతుగా ఇంటింటి ప్రచారంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి కలిసి పాల్గొన్న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి. ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల మున్సిపాలిటీ గడ్డమీద ఎగిరేది కాంగ్రెస్ జెండానేనని ప్రజలు కూడా 13వ తారీకు కాంగ్రెస్ విజయోత్సవాలలో పాల్గొనడానికి సన్నద్ధం అవుతున్నారని, చేవెళ్ల మున్సిపాలిటీ ప్రజలు అభివృద్ధిని గర్వంగా చెప్పుకునే రోజులు మున్ముందు రాబోతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి సమత వెంకటరెడ్డి, చేవెళ్ల వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ పెంటయ్య, వైస్ చైర్మన్ రాములు, సీనియర్ నాయకులు బండారి శైలజ అగిరెడ్డి, బ్లాక్ అధ్యక్షుడు ప్రభాకర్, ప్రవీణ్ గౌడ్ కుత్బుల్లాపూర్ నాయకులు జలీల్ ఖాన్, రాధాకృష్ణ పాల్గొన్నారు.



## ప్రజలే నా బలం, వారి నమ్మకమే నా ప్రేరణ, ప్రజలతో పాటు నడుస్తూ సేవ చేయడమే నా ధ్యేయం

### – బి.ఆర్.ఎస్.ఎల్. పి. విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద.

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 9(వాయిస్ టుడే): ప్రజల సమస్యలే తన రాజకీయ దిశగా భావించే ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద్ పేటబషీరాబాద్‌లోని తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన రోజువారీ ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని ప్రజల మనసులు గెలుచుకున్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వినతులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి అంశాన్ని ఓపికగా విని, సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని వేగంగా పరిష్కరించేలా చర్యలు చేపడతామని ఆయన భరోసా ఇచ్చారు. అదేవిధంగా, సామాజిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వానాలను కూడా ప్రజల నుంచి స్వీకరించి, ప్రతి కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మరింత దగ్గరగా ఉండాలన్న తన సంకల్పాన్ని వెల్లడించారు. "ప్రజలే నా బలం… వారి నమ్మకమే నా ప్రేరణ" అని పేర్కొన్న ఎమ్మెల్యే నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలతో పాటు నడుస్తూ సేవ చేయడమే తన ధ్యేయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు, వివిధ కాలనీ వాసులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.



## ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులను టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు గడ్డం రవికుమార్ ఘన సన్మానం

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):– ఉప్పల్ నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతనంగా ఏర్పడిన అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్ కమిటీ సభ్యులకు ఆదివారం ఘనంగా సన్మానించారు. రామంతాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు కార్యాలయంలో నూతనంగా ఏర్పడిన ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కిషోర్ కి, వారి కార్యవర్గ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రామంతపూర్ (కంటెస్టెడ్ కార్పొరేటర్ ) ఇంచార్జి తవిడబోయిన గిరిబాబు, విశ్వబ్రాహ్మణ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పబ్బోజు బిక్షపతి చారి పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ సీనియర్ లీడర్ నర్సింహా రెడ్డి పుట్టినరోజు వేడుకలు

### కేటీఆర్ ఫోటో ఫ్రేమ్ కానుకగా అందించిన బి ఆర్ఎస్ నాయకులు



జూబ్లీహిల్స్ 9 ఫిబ్రవరి (వాయిస్ టుడే): రహేమత్ నగర్ డివిజన్ సీనియర్ లీడర్ నరసింహ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారి నివాసనికి విచ్చేసిన బి ఆర్ఎస్ నాయకులు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి వారికి శాలువాతో సత్కరించారు.



## మహాశివరాత్రి జాతర ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ ఈవో

వేములవాడ; ఫిబ్రవరి 09 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం లో నిర్వహించనున్న మహాశివరాత్రి జాతర సందర్భంగా హైదరాబాద్ లో హరీష్, ×.ూా.ా. కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారికంగా ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎల్. రమాదేవి స్వయం గా వెళ్లి కమిషనర్ కార్యాలయం లో ఆహ్వాన పత్రిక ను అందజేశారు. అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు స్వామివారి శేషవస్త్రం కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.మహాశివరాత్రి జాతర నిర్వహణ పై కమిషనర్ వివరాలు అడిగి తెలుసుకొని,వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# ఓయూలో ప్రారంభమైన మూడు రోజుల జాతీయ సదస్సు



సికింద్రాబాద్, ఫిబ్రవరి 09 (వాయిస్ టుడే ప్రతినిధి): భారత సమాఖ్య వ్యవస్థలో వస్తున్న మార్పులపై చర్చించడానికి "సమకాలీన భారతదేశంలో కేంద్ర–రాష్ట్ర సంబంధాల పునర్నిర్మాణం: నియోజకవర్గాల పునర్విభజన, ఆర్థిక సమాఖ్యవాదం, ఒకే దేశం--ఒకే ఎన్నిక, డిజిటల్ గవర్నెన్స్" అనే అంశంపై ఉస్మానియా యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగం, సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ స్టడీస్ భాగస్వామ్యంతో మూడు రోజుల ఉన్నత స్థాయి జాతీయ సదస్సు సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టా రెడ్డి, గౌరవ అతిథిగా ప్రముఖ రాజనీతి శాస్త్రవేత్త, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ (రిటైర్డ్) ఎం. కోదండరాం లు హాజరై మాట్లాడారు. ఆధునిక పరిపాలన లోని సంక్లిష్టతలకు అనుగుణంగా చట్టపరమైన, పరిపాలనాపరమైన విధానాలను అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని చెప్పారు. ఈ సదస్సులోని ప్రధానాంశాలైన నియోజకవర్గాల పునర్విభజన, ఆర్థిక సమాఖ్యవాదం భారతదేశ ప్రాంతీయ అభివృద్ధికి అత్యంత కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ అనుభవాలను జోడిస్తూ, విద్యా సిద్ధాంతాలకు, క్షేత్రస్థాయి ప్రజాస్వామ్య పోరాటాలకు మధ్య ఉన్న సంబంధంపై విశ్లేషించారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలను తమ ఆధీనంలో పనిచేసే సంస్థలుగా చూస్తున్నాయని విమర్శించారు. అయితే వాటికి రాజ్యాంగ పరమైన స్వయం ప్రతిపత్తి ఉంటుందని పేర్కొన్నారు. ఓయూ ఉపకులపతి ప్రొఫెసర్ కుమార్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. జాతీయ ప్రాముఖ్యత కలిగిన అంశాలను ఎంచుకున్నందుకు రాజనీతి శాస్త్ర విభాగాన్ని ఆయన అభినందించారు. రాజ్యాంగ, ప్రజాస్వామ్య చర్చలకు విశ్వవిద్యాలయాలు మేధోపరమైన కేంద్రాలుగా పనిచేయాలని పేర్కొన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం, పరిశోధనలకోసమని మూడు వందల కోట్ల రూపాయల నిధులు స్వీకరించిందని తెలిపారు. మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ రాజకీయ విభాగం అధిపతి ప్రొఫెసర్ అఫ్రోజ్ ఆలం 'ఒకే దేశం--ఒకే ఎన్నిక' ప్రతిపాదన భారత సమాఖ్య నిర్మాణంపై చూపే ప్రభావం గురించి విశ్లేషణాత్మక ప్రసంగం చేశారు. కాన్ఫరెన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎం. కృష్ణ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు సదస్సు నేపథ్యాన్ని వివరించారు. రాబోయే మూడు రోజుల పాటు డిజిటల్ గవర్నెన్స్, నియోజకవర్గాల పునర్విభజన వల్ల కలిగే సామాజిక–రాజకీయ ప్రభావాలపై లోతైన చర్చలు జరుగుతాయని తెలిపారు.

ఈ సదస్సు పరిశోధక విద్యార్థులకు, అభ్యాసకులకు ప్రభుత్వ విధానాలపై అవగాహన పెంచుకోవడానికి ఒక వేదికగా నిలుస్తుందన్నారు. అనంతరం దేశవ్యాప్తంగా హాజరైన నిపుణులతో ప్యానెల్ చర్చలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగ రిటైర్డ్ ప్రొఫెసర్లు, బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ ప్రొఫెసర్ శ్రీలత, అధ్యాపకులు సబావత్ రవి, యం. రమణ ల తో పాటు దేశవ్యాప్తంగా పలు యూనివర్సిటీల నుంచి అనేక మంది పరిశోధక విద్యార్థులు, దేశంలోని ప్రముఖ విద్యావేత్తలు హాజరయ్యారు.

# వేములవాడ మున్సిపల్ పీఠంపై త్రిముఖ పోరు

## తగ్గేదేలే అంటున్నా ప్రధాన పార్టీలు

## మూగబోయిన మైకులు

## మహిళా ఓటర్ల చుట్టూ అభ్యర్థుల పరుగులు

వేములవాడ, ఫిబ్రవరి 9, కొప్పుల ప్రసాద్ (వాయిస్ టుడే) : వేములవాడ మున్సిపాల్ పోరులో హోరా హోరి ప్రచారంలో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కానీ విని ఎరగని రీతిలో ప్రచారాలు నిర్వహించారు, తగ్గేదే లే అన్న రీతిలో ప్రచారాలతో హోరెత్తించారు, ఈసారి ఎలాగైనా వేములవాడ మున్సిపాల్ పీఠం పై తమ జండే ఎగరాలనే లక్ష్యంతో ముందుకు సాగాయి, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పీఠం దక్కించుకోవాలని ఆది శ్రీనివాస్ అంది వచ్చిన అవకాశాన్ని వదులుకోకుండా పట్టుదలతో ఓట్ల కోసం ఇంటింటి ప్రచారాలు నిర్వహించి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తున్నారు. బిజెపి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, వికాసరావు, ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో 28 వార్డుల్లో బిజెపి అభ్యర్థుల తరపున ఇంటింటి ప్రచారం జోరుగా నిర్వహించారు, బిజెపి అభ్యర్థులను గెలిపించాలని పోటాపోటీగా జనసమీకరణ చేసి జోరుగా ప్రచారం నిర్వహించి అభ్యర్థుల గెలుపు కొరకు శ్రమిస్తున్నారు, ఈసారి మున్సిపాల్ పీఠం కైవసం చేసుకోని కాషాయం జెండా ఎగరేయాలని ముమ్మర ప్రయత్నాలు చేశారు.

తెలంగాణ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, చల్మడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో రోడ్ షోలు, కార్నర్ మీటింగులు నిర్వహించి బిఆర్ఎస్ కు పట్టం కట్టాలని వేములవాడను అన్ని విధాల అభివృద్ధి చేశామని, రాజన్న ఆలయానికి 33 ఎకరాల స్థలం రాజన్న ఆలయానికి సమీకరించామని, ఇంటింటికి మిషన్ భగీర ద్వారా నల్ల నీటిని అందించామని, వేములవాడలో డివైడర్లు సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేశామని, వంద పడకల ఆసుపత్రి నిర్మించామని, నంది కమాన్ నుంచి రోడ్లు సుందరి కరణ




పనులు చేశామని, నందికమన్ వద్ద నంది విగ్రహం నిర్మించామని, గుడి చెరువు అభివృద్ధి చేశామని, వేములవాడ మున్సిపల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని అన్నారు. 28 వార్డుల్లోని బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి బిఆర్ఎస్ కు పట్టం కట్టాలని కేటీఆర్ కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కార్నర్ మీటింగ్లో పాల్గొని అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధికి పట్టం కట్టాలని వేములవాడను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని, వేములవాడను వెన్నెల వాడగా తీర్చి దిద్దుతానని, బిజెపికి, బిఆర్ఎస్ కి అవకాశం ఇచ్చారని, ఈసారి కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వాలని కోరారు. వేములవాడ మున్సిపల్ పుర పోరులో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి మధ్య తీవ్ర పోటీ నెలకొంది నువ్వా నేనా అనే రీతిలో ప్రచారాలతో ముందుకు దూసుకు పోతున్నారు. అభ్యర్థుల ప్రచారాల కోసం ఒక్కొక్క మహిళకు 200 రూపాయలు ఇచ్చి ఇంటింటి ప్రచారం నిర్వహించారు, ఈ ఎన్నికల్లో మహిళలను రంగంలోకి దించి గల్లి గల్లి కి తింపుతు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నువ్వా నేనా అనే రీతిలో ప్రచారంతో హోరెత్తించిన అభ్యర్థులు ఇక ఎన్నికలకు ఒక రోజు మాత్రమే మిగిలి ఉండడంతో ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ వ్యూహాలు రచిస్తున్నారు, ఎన్నికల ప్రచారంలో పలు పార్టీల నాయకులు మాటల తూటాలతో ప్రత్యర్థులపై విమర్శనాస్త్రాలు సంధిస్తూ ముచ్చెమటలు పట్టించిన నాయకులు, ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నులు చేశారు, ఇక ఎన్నికలకు ఒక రోజు మిగిలి ఉండడంతో అభ్యర్థులు సామవేద దండోపాయాలను ప్రయోగిస్తున్నారు, పట్టువదలని విక్రమార్కుడిలా అన్ని అస్త్రాలను సిద్ధం చేసుకుని కదనరంగంలోకి దిగుతూ ప్రధానంగా మహిళా సంఘాలను, కూలీలను, కుల సంఘాలను, ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు మందు, డబ్బు, చీరలు, గిఫ్ట్ ప్యాకేజీలు, పంచడానికి ఇప్పటికే సిద్ధం చేసుకున్నారని కొన్నిచోట్ల పంపిణీ కూడా జరిగిందని ప్రజలు అనుకుంటున్నారు, ఎన్నికల ప్రచారం చివరిరోజు కావడంతో అభ్యర్థుల్లో హై టెన్షన్ మొదలైంది ఎలాగైనా ఈ ఎన్నికల్లో విజయం సాధించాలని అభ్యర్థులు నానా తంటాలు పడుతున్నారు, ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ప్రణాళికలు సిద్ధంగా చేసుకుని ఓటర్లను తమవైపు తిప్పుకోవడం కొరకు ఓటర్లకు పొర్లు దండాలు పెడుతూ ముమ్మరంగా ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు, లీడర్లను, కార్యకర్తలను, సమావేశపరిచి చర్చోపచర్చలు జరుపుతున్నారని, ఈ ఎన్నికల్లో డబ్బు ప్రభావం మరీ ఎక్కువ ఉండడంతో ఎంత డబ్బైనా ఖర్చుపెట్టి ఓటర్లను కొనాలని ఎవరి ప్రయత్నంలో వారు ఉన్నారు, ఈ ఎన్నికల్లో ఓటర్ నాడిని పసిగట్టడం అంత సులువు కాదని గ్రహించిన అభ్యర్థులు అధిక సంఖ్యలో మహిళలను పోగుచేసి మహిళా నాయకురల్ల ద్వారా, అధిక మొత్తంలో ఓటర్లను ప్రలోభ పెట్టడానికి ఎంత కావాలంటే అంత, వస్తువు రూపకంగా ఏది కావాలంటే అది ఇవ్వడానికి మహిళల ద్వారా ఇవ్వడానికి రంగం సిద్ధం చేసుకున్నారని ప్రజలు అనుకుంటున్నారు, వార్డుల్లో ప్రజా బలం తమకే ఉందని గెలుపు తమదేనని మైండ్ గేమ్ ఆడుతున్నారు, ఏది ఏమైనా ఎంత ఖర్చైనా ఈ ఎన్నికల్లో గెలిచి తీరాలని పట్టుదలతో అభ్యర్థులు ఉన్నారు.



## ఇసుక తవ్వకాలకు అడ్డుకున్న రైతులు

చిగురుమామిడి, ఫిబ్రవరి 09 (వాయిస్ టుడే): కడెం మిడ్ మానేరు--తిమ్మాపూర్ డ్యామ్ నీటి నిల్వల్లో పూడికతీత పేరుతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని రామంచ గ్రామ శివారులో ఇరిగేషన్ శాఖ అధికారులు గత మూడు రోజులుగా జేసీబీల సహాయంతో ఇసుక తవ్వకాలకు దారులు ఏర్పాటుచేస్తూ, రామంచ వాగు పరిధిలోని ఇసుకను కొత్తపెల్లి శివారు దాటి తరలించే ప్రయత్నం చేయగా రైతులు తీవ్రంగా నిరసనకు దిగారు.

ఈ విషయం తెలుసుకున్న రామంచ గ్రామ సర్పంచ్ కిషన్ రెడ్డి నాయకత్వంలో గ్రామస్తులు, రైతులు సంఘటనా స్థలానికి చేరుకొని ఇరిగేషన్ అధికారుల ఎదుట ఆందోళన చేపట్టారు. ఇసుక తవ్వకాల వల్ల బోర్లు, బావులు ఎండిపోవడమే కాకుండా భూగర్భ జలమట్టం గణనీయంగా తగ్గి, దాదాపు 400 నుంచి 500 ఎకరాల వరకు పంట పొలాలు ఎండిపోతాయంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ జీవనాధారం అయిన వ్యవసాయాన్ని కాపాడుకోవడానికి అవసరమైతే ఎంత దూరమైనా వెళ్లేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. సమాచారం అందుకున్న చిగురుమామిడి ఎమ్మార్వో రమేష్ సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. రైతుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని, సమస్యకు పూర్తి స్థాయిలో పరిష్కారం లభించే వరకు ఇసుక తవ్వకాల పనులను తక్షణమే నిలిపివేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ నిరసన కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. భూగర్భ జలాల సంరక్షణతో పాటు పంటల రక్షణే తమ ప్రధాన లక్ష్యమని రైతులు స్పష్టం చేశారు.

## సీఎం కప్‌లో సత్తా చాటిన జమ్మికుంట విద్యార్థులు

### విద్యార్థులను అభినందించిన ఎంఈఓ హేమలత

### ముగిసిన అసెంబ్లీ స్థాయి సీఎం కప్ క్రీడలు



జమ్మికుంట ఫిబ్రవరి 9 (వాయిస్ టుడే): హుజురాబాద్ నియోజకవర్గంలోని చెల్పూర్ లో నిర్వహించిన నియోజకవర్గస్థాయి . సీఎం కప్ క్రీడా పోటీల్లో జమ్మికుంట మండలశీ నుండి అన్ని పాఠశాలల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాల పంట పండించారు. వివిధ పాఠశాలల మధ్య హోరాహోరీగా సాగిన ఈ పోటీల్లో, ఖో ఖో గర్ల్స్ విభాగంలో మొదటి స్థానం జమ్మికుంట అర్బన్, రెండో స్థానంలో జమ్మికుంట రూరల్ , ఖో ఖో బాయ్స్ జమ్మికుంట అర్బన్ రెండో స్థానంలో నిలిచారు.కబడ్డీ గర్ల్స్ జమ్మికుంట అర్బన్ రెండో స్థానంలో నిలిచారు. అథ్లెటిక్స్ లో జమ్మికుంట విద్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచారు. జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులను ఎంఈఓ హేమలత అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీలత, పిడి శ్రీనివాస్, రేణుక, ప్రేమలత, ఉమ, మంగ, అప్స, భగత్, పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వ హయాంలో బంగారం వెండి ధరలు ఆకాశాన్ని అంటాయి

## 6 గ్యారంటీల అమలుతోపాటు త్వరలో మరిన్ని సంక్షేమ పథకాలు అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేస్తుంది

## రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

కరీంనగర్,ఫిబ్రవరి 09(వాయిస్ టుడే):11వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆకుల నర్మదా నర్సయ్య మరియు రవీందర్ లకు మద్దతుగా నేడు వినాయక నగర్ లో నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు హాజరై కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, పలువురు కాంగ్రెస్ నేతలతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ



గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి ఒక్కరికి కూడా ఇవ్వలేదు,మేము 200 యూనిట్ల ఉచిత విద్యుత్ తో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు అదనంగా కుటుంబ సభ్యుల పేర్లను జతచేసి వారందరికీ ఒక్కొక్కరికి ఆరు కేజీల చొప్పున సన్న బియ్యం అందజేస్తున్నాము ఆరోగ్యశ్రీ కింద ఐదు లక్షల రూపాయల ఉచిత వైద్యాన్ని 10 లక్షలకు పెంచి పేద ప్రజలకు ప్రభుత్వం పక్షాన వైద్య సహాయాన్ని అందజేస్తున్నాము. రవీందర్ తో పాటు ఆకుల నర్మదా నర్సయ్య కు ఓట్లు వేసి మాకు మరింత బాధ్యతను పెంచడం వల్ల ఇల్లు లేని నిరుపేదలకు మేము తప్పకుండా ఇల్లు నిర్మించి ఇస్తామని తెలియజేస్తూ ఆరు గ్యారెంటీలతో పాటు ప్రజలకు ఇంకా మరెన్నో సేవలు చేయాలని ఆలోచన ప్రభుత్వానికి ఉంది,కాంగ్రెస్ పార్టీకి సంబంధించి మా సోదరులు మేయరుగా ఎన్నికైన తరువాత తప్పకుండా అన్ని పనులను పూర్తి చేస్తామని మనవిచేసుకుంటున్నాము.ఇల్లు లేని వారికి ఇళ్ల పట్టాలు లేని వారికి పేదవారికి అండగా ఉండే ఆలోచనలో భాగంగా బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత అనునిత్యం పెరుగుతున్న వెండి బంగారం ధరలతో ఒక పేదవాడు అర తులము తులము కొద్దిపాటి బంగారము కూడా కొనుక్కో లేని పరిస్థితిలో ఉన్నారు.పేదల దగ్గర దోచుకుని పెద్దలకు పంచి పెట్టడమే బిజెపి సిద్ధాంతంగా మారింది.ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా ఉండి మరింత బలం ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందని కోరుకుంటూ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రతి పౌరుడు ఒక బాధ్యతగా తీసుకొని తప్పకుండా తమ ఓటు హక్కు వినియోగించుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కరీంనగర్ ప్రజలను కోరుతున్నాము అని అన్నారు.



## మహిళా భవనానికి భూమి పూజ

### భూమి పూజ చేసిన పాలకవర్గం, అధికారులు

కోనరావుపేట , ఫిబ్రవరి 9 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం పరిధిలోని గోవిందరావుపేట తండాలో మహిళా భవన నిర్మాణానికి సోమవారం భూమి పూజ నిర్వహించారు. గ్రామ పాలకవర్గం మరియు మండల అధికారుల సమక్షంలో పూజా కార్యక్రమాలు పూర్తి చేసి భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మరియు అధికారులు తండాలోని మహిళా సంఘాల బలోపేతానికి, వారు సమావేశాలు నిర్వహించుకోవడానికి ఈ భవనం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో ఈ నిధులు మంజూరయ్యాయని, నిర్ణీత కాల వ్యవధిలో నాణ్యతా ప్రమాణాలతో భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,తిరుపతి ఉప సర్పంచ్ శ్రీనివాస్ , పాలకవర్గం , పంచాయతీరాజ్ ఏఈ అంజయ్య మహిళా సంఘం సిసి జనార్ధన్ మహిళా సంఘం సభ్యులు వివో మరియు సిఏ పంచాయతీ కార్యదర్శి, నవీన్ మరియు మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## "ప్రాథమిక అభ్యాస అధ్యయనం" మోడల్ పరీక్షలు నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ రూరల్,ఫిబ్రవరి 09(వాయిస్ టుడే): ప్రాథమిక పాఠశాల విద్యార్థుల చదువును అంచనా వేసే అధ్యయనం "ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీ"లో భాగంగా విద్యార్థులకు మాక్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గోపాలపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు.3వ తరగతి విద్యార్థులతో గణితం,ఆంగ్ల పాఠాలు చదివించారు. ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీకి సంబంధించిన మోడల్ టెస్ట్ పేపర్లలోని పలు ప్రశ్నలను అడుగుతూ విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. ప్రతి విద్యార్థితో పాఠాన్ని చదివిస్తూ స్పష్టంగా అర్థవంతంగా చదివేందుకు మెళకువలు నేర్పారు. ప్రతి విద్యార్థి నోట్ బుక్ లో రైటింగ్ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫౌండేషనల్ లెర్నింగ్ స్టడీలో భాగంగా జిల్లాలోని ఏ పాఠశాలలోనైనా విద్యార్థులకు ర్యాండడమైజేషన్ విధానంలో పరీక్షలు జరుగుతాయని, అందువల్ల ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధతో ఎఫ్.ఎల్.ఎస్ కి సిద్ధం చేయాలని అన్నారు. విద్యార్థులకు తరచూ మాక్ టెస్టులు నిర్వహించాలని ఆదేశించారు. మండల విద్యాధికారులు ఎప్పటికప్పుడు ఈ అంశంపై సమీక్ష నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. బుధవారం బోధన కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తూ కఠినమైన పాఠాల పట్ల దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.విద్యా సంవత్సరం కొద్దికాలమే ఉన్నందున ప్రతి విద్యార్థి పై శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి వాసవి పాల్గొన్నారు.




## సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలపై అవగాహన పెంచుకోవాలి

### అసిస్టెంట్ మేనేజర్ మెరుగు ప్రవీణ్

ఆచంపల్లి,ఫిబ్రవరి 09(వాయిస్ టుడే):ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు గర్శకుర్తి శాఖ ఆధ్వర్యంలో ఆచంపల్లి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు గర్శకుర్తి శాఖ అసిస్టెంట్ మేనేజర్ మెరుగు ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఆర్థిక అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కేవైసి ప్రాముఖ్యత,సైబర్ మోసాల నివారణ,బీమా సేవలు, వివిధ ప్రభుత్వ పథకాలపై ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా పాటలు పాడుతూ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తెలంగాణ గ్రామీణ బ్యాంకు అందిస్తున్న సేవలను అభినందిస్తూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆచంపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి ఆరె తేజశ్రీ, పంచాయతీ సెక్రటరీ స్వప్న,వార్డ్ మెంబర్లు,మహిళా సంఘాల అధ్యక్షులు,యువకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పోలింగ్ రోజున పబ్లిక్ హాలిడే

### ఇంచార్జి కలెక్టర్;జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల జిల్లా;ఫిబ్రవరి 09 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా లోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ఆయా కేంద్రాల్లో ముందు రోజు (ఈ నెల 10 వ తేదీన మంగళ వారం) అలాగే పోలింగ్ రోజున (ఈ నెల 11 వ తేదీన బుధవారం) సెలవులు ప్రకటించినట్లు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. ఈ నెల 11వ తేదీన బుధవారం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ నిర్వహించే కేంద్రాల్లో ముందు రోజు అలాగే పోలింగ్ రోజు జిల్లాలోని విద్యా సంస్థలు, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన కార్యాలయాలకు స్థానిక సెలవులు ఉంటాయని పేర్కొన్నారు.




## ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

సిరిసిల్ల/వేములవాడ; ఫిబ్రవరి -09 (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా లో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు. సిరిసిల్ల పట్టణం గీతానగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సోమవారం ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. ఈ పరిశీలనలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సంఘం భవనానికి భూమి పూజా

తంగళ్ళపల్లి, ఫిబ్రవరి 09 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం ఇంద్రనగర్ గ్రామపంచాయతీ భారత్ నగర్ లో ఈజీఎస్ నిధుల ద్వారా మహిళ సమైక్య భవనానికి 10 లక్షల రూపాయలు మంజూరు కాగా భవన నిర్మాణానికి సర్పంచ్ చిట్యాల దేవేంద్ర-వెంకన్న గారి చేతుల మీదుగా. భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్, నాయకులు యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునిగెల రాజు,భాను, నాగరాజు,గ్రామపంచాయతీ పాలకవర్గం బిక్షపతి,శిరీష, ఏపిఎం చంద్రయ్య, సీసీలు బాలరాజ్, మహిళ సమైక్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## చొప్పదండి బిఆర్ఎస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహించిన బోయినపల్లి బిఆర్ఎస్ నాయకులు

బోయినపల్లి ఫిబ్రవరి 9, వాయిస్ టుడే ప్రతినిధి : చొప్పదండి ఆరో వార్డులో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి ఓలుగుత్తుల కనకయ్య కు మద్దతుగా బోయినపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రచారానికి వచ్చిన మాజీ ఎంపీ వినోద్ కుమార్ తో కలిసి బోయినపల్లి మండల నాయకులు ఇంటింటి ప్రచారంలో పాల్గొని కనకయ్యను గెలిపిస్తే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు . బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే ప్రజలకు అన్ని రకాల మేలు జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం లేనిపోని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం గుణపాఠం చెప్పాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మాజీ ఎంపీ వినోద్ కుమార్ వెంట బిఆర్ఎస్ నాయకులు కొనుకటి లచ్చిరెడ్డి, గుంటి శంకర్, కొనుకటి నాగయ్య, మెడుదుల మల్లేశం, ముద్దం రవి, బోయిని రాజు, జంపుక ఆనంద్, డబ్బు సృజన్ రెడ్డి, నాగుల శ్రీనివాస్,కమల్ గౌడ్ ,గురజాల కోటి, దూస మధు తదితరులు ఉన్నారు.



## పోలింగ్ సిబ్బంది మూడో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

రాజన్న సిరిసిల్ల; ఫిబ్రవరి - 09 (వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా లో మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో పోలింగ్ అధికారులు, సిబ్బంది మూడో విడత ర్యాండమైజెషన్ ప్రక్రియ సోమవారం నిర్వహించారు. జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రక్రియను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ జగన్ మోహన్ రెడ్డి, నోడల్ అధికారి భారతి, ఈడీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ గరం గరం...
# త్రిముఖ పోరులో విజయం ఎవరిని వరించేనో



కరీంనగర్, ఫిబ్రవరి 09 (వాయిస్ టుడే): కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికలు ప్రముఖ రాజకీయ పార్టీల మధ్య నువ్వా నేనా అన్నట్లుగా హోరాహోరీగా మారాయి. త్రిముఖ పోటీ నెలకొన్న నేపథ్యంలో మేయర్ పీఠం ఎవరిని వరించునో అన్న ఉత్కంఠ నగర ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరుకోవడంతో నగరంలో రాజకీయ వేడి మరింత పెరిగింది. ప్రధాన కూడళ్లలో జెండాలు, ఫ్లెక్సీలు కట్టడంతో ఎన్నికల వాతావరణం స్పష్టంగా కనిపిస్తోంది. కరీంనగర్ కార్పొరేషన్ ఏర్పడినప్పటి నుంచి ఒకసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగా, బీఆర్ఎస్ పార్టీ వరుసగా రెండు సార్లు మేయర్ పీఠాన్ని దక్కించుకుంది. ప్రస్తుతం 66 డివిజన్లకు విస్తరించిన నగరంలో శివారు విలీన గ్రామాల్లో అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదనే అభిప్రాయం కొంతమందిలో వ్యక్తమవుతోంది. కొన్ని కాలనీల్లో ఇంకా డ్రైనేజీ సమస్యలు, వర్షాకాలంలో నీటి నిల్వలు, చెత్త సేకరణలో ఆలస్యం వంటి సమస్యలు ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.

అదే సమయంలో ప్రధాన రహదారుల విస్తరణ, స్ట్రీట్ లైటింగ్, పార్కుల అభివృద్ధి, వాణిజ్య కేంద్రాల పెరుగుదల వల్ల నగరం వేగంగా అభివృద్ధి చెందుతోందనే వాదన కూడా వినిపిస్తోంది. ఐటీ, విద్యా సంస్థలు, ఆసుపత్రులు పెరగడం వల్ల కరీంనగర్ ప్రాంతీయ కేంద్రంగా మారుతోందని వ్యాపార వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. గత రెండు పర్యాయాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రధాన అజెండాగా తీసుకుని బీఆర్ఎస్ పార్టీ మరోసారి మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుని హ్యాట్రిక్ సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ శక్తివంతమైన ప్రచారం కొనసాగుతోంది. సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల విస్తరణ తమ పాలనలోనే జరిగాయని ప్రజలకు వివరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇక అధికార కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అమలు చేస్తున్న "ఆరు గారంటీలు", పెన్షన్లు, సబ్సిడీలు, మహిళా సంక్షేమ పథకాలు వంటి అంశాలు తమకు అనుకూలంగా మారుతాయని భావిస్తోంది. పార్టీ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు నాయకత్వంలో ప్రతి డివిజన్‌లో ఇంటింటికీ ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. మార్పు కోసం ప్రజలు ఈసారి కాంగ్రెస్‌కు అవకాశం ఇస్తారని నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

మరోవైపు బీజేపీ కూడా ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ నగర అభివృద్ధికి కేంద్రం నుంచి తీసుకొచ్చిన నిధులు, చేపట్టిన ప్రాజెక్టులను ప్రస్తావిస్తూ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. యువత, మధ్యతరగతి ఓటర్లపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి, పారదర్శక పాలనను హామీగా చెబుతున్నారు. ఈసారి యువ ఓటర్లు, మొదటిసారి ఓటు వేయబోయే వారు, మహిళా ఓటర్లు, విలీన గ్రామాల ప్రజల ఓట్లు కీలకంగా మారనున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఉద్యోగావకాశాలు, ట్రాఫిక్ సమస్యలు, తాగునీటి సరఫరా, కాలనీల రెగ్యులరైజేషన్, ప్రాపర్టీ ట్యాక్స్ వంటి అంశాలు ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశం ఉంది. గత పాలకుల నిర్లక్ష్యం, అవినీతి ఆరోపణలు, పార్టీల అంతర్గత అసంతృప్తి, టికెట్ దక్కని నేతల మౌన వ్యతిరేకత వంటి అంశాలు వ్యతిరేక ఓటు చీలికకు దారితీసే అవకాశముందని కూడా చర్చ జరుగుతోంది. దీంతో ఫలితం చివరి నిమిషం వరకూ ఊహించలేనిదిగా మారింది. కరీంనగర్ నగర ప్రజలు మాత్రం పార్టీలకతీతంగా అభివృద్ధి సాధించే నాయకత్వానికే పట్టం కట్టాలని భావిస్తున్నట్లు కనిపిస్తోంది. "ఎవరైతే సమస్యలు పరిష్కరిస్తారో వారికే మా ఓటు" అనే అభిప్రాయం పలువురిలో వ్యక్తమవుతోంది. ఈ నెల 11న జరగనున్న పోలింగ్‌తో అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. కరీంనగర్ రాజకీయాల్లో కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందా? లేక పాత ఆధిపత్యమే కొనసాగుతుందా? అన్నది ఓటర్ల తీర్పుపైనే ఆధారపడి ఉంది. ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో కూడా చర్చకు దారి తీసే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.



## మున్సిపల్ ఎన్నికల వేళ పరకాలలో బీజేపీకి షాక్..

**మాజీ ఎమ్మెల్యే చల్లా సమక్షంలో బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు**

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: మరికొద్ది గంటల్లో పరకాలలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పరకాలలో బీజేపీ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది.. పరకాల పట్టణంలోని 9వ వార్డుకు చెందిన 30 మందికిపైగా బీజేపీ నాయకులు,కార్యకర్తలు పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీజేపీ మోసపూరిత రాజకీయాలు, ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేసే ధోరణిని తిరస్కరిస్తూ..బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని సభ్యులు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో చేరినవారిలో బాణాల నగేష్,గుములపురం రవి,గుములపురం రాజు,కడారి శ్యామ్,మిరియాల రాజు,బాణాల వెంకటేష్,గాదం విద్యాసాగర్,కర్ని నాని,గోములపురం విజయ్,మిరియాల నరేష్,గోములపురం గోపి,కడారి శ్రవణ్, ఓములాపురం ప్రేమ్ కుమార్,బాణాల రాజీరు,ఓములాపురం నవీన్‌లతో పాటు మరొక 30 మందికి పైగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మాత్రమే పరకాల అభివృద్ధి,ప్రజల సంక్షేమానికి నిజాయితీగా కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. నూతనంగా చేరిన వారు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ చేరికలతో పరకాల మున్సిపాలిటీ 9వ వార్డులో బిఆర్ఎస్ బలం మరింత పెరిగిందని..రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం దిశగా అడుగులు వేస్తోందని ధర్మారెడ్డి ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిస్పెన్సరీలో ఆకస్మిక తనిఖీ చేసిన చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 9 : సోమవారం న కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ డిస్పెన్సరీ ని సింగరేణి సంస్థ చీఫ్ మెడికల్ ఆఫీసర్ కిరణ్ రాజ్ కుమార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వైద్య పరీక్షల కొరకు వచ్చిన ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులను డిస్పెన్సరీ నందు కల్పించుచున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు అలాగే డిస్పెన్సరీ మెడికల్ సూపర్డెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఏం. పరశు రాములు ని రుద్రంపూర్ డిస్పెన్సరీలో అత్యవసరకు వైద్య సేవలు కల్పించుటకు కావాల్సిన సదుపాయాలను ఏమేమి అవసరమున్నయో అడిగి వాటిని త్వరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకున్నటకు సంబంధిత అధికారులను ఆదేశిస్తానని తెలియజేసి డిస్పెన్సరీలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ల్యాబ్ పరికరాలను పరీక్షించడం జరిగింది. అలాగే ఫిజియోథెరపీ యూనిట్ ను పరిశీలించి త్వరలోనే ఫిజియోథెరపీ యూనిట్ పూర్తి చేసి వాటి సేవలు త్వరలోనే అందుబాటుకు వచ్చేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మెడికల్ ఆఫీసర్ రాజ్ కుమార్ తో పాటు ఏం పరశురాములు మెడికల్ సూపర్డెంట్ రుద్రంపూర్ డిస్పెన్సరీ డిస్పెన్సరీలో పనిచేస్తున్న మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య హక్కులు బాధ్యతలపై చైతన్య చర్చ కార్యక్రమం




వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 09 : దక్షిణాది రాష్ట్రాల సమన్వయ సమితి ఆధ్వర్యం లో జరుగుతున్న ప్రజా స్వామ్య హక్కులు భాధ్యతల పై చైతన్య చర్చ కార్యక్రమం ఓ సిటీ ప్రాంతంలోని "ఆసీసీ చర్చ్ ప్రాంగణం"లో సభ్యుల ఎంపిక కమిటీ కన్వీనర్ , రిటైర్డ్ నీటిపారుదల ఇంజినీర్ దిద్ది లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమనికి దక్షిణ రాష్ట్రాల సెక్రటరీ జెనరల్ మొగిలిచెర్ల సుదర్శ అతిథి గా ప్రత్యేక ఆహ్వానితులుగా చర్చ్ ఫాదర్ లు భాస్కర్ మరియు నాందేవ్ లు పాల్గొన్నారు. సమితి ఫార్మసీ అడ్వైసర్ టి.ఎల్.యన్.స్వామి, ఏ .ఐ. సీ . డబ్ల్యూ . సీ అధ్యక్షులు చిలువేరు ప్రవీణ్ , లీగల్ అడ్వైసర్లు మురారిశెట్టి యశ్వంత్ కుమార్, ఆర్.ఆనందరావు,బండి అనిల్ కుమార్, 29,30,31 డివిజన్ల ప్రతినిధులు సమితి సభ్యులు పాల్గొన్న ఈ సమావేశం ఈ మూడు డివిజన్లకు సభ్యులుగా అమర్, జక్కం దాస్,జక్కం ప్రవీణ్ , సీ.హెచ్.మృదుల లను సమావేశం నియమించింది ఫాదర్ నామ్ దేవ్ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా సంక్రమించిన "ప్రజాస్వామ్యం" డెమోక్రసీ దేశ పౌరులందరికీ కులాలు మతాలు ప్రాంతాల కు అతీతంగా వినియోగదార్లులైన ఓటర్ల కు సమానమైన హక్కులు బాధ్యతలను కల్పించిందని, వాటి పై ప్రజలకు పూర్తి అవగాహన లేక కుటిల రాజకీయాల వల్ల సేవకులుగా ఉండాల్సిన ప్రజాప్రతినిధులు యజమానులుగా మరి ప్రజలను సేవకులుగా మార్చారని ఈ అంశంపై చైతన్య కార్యక్రమంతో పాటు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల నుండి నిస్వార్థ అభ్యర్థులను పోటీ కి నిల్పి ప్రజలకున్న హక్కులను గుర్తు చెయ్యాలన్న సంకల్పం హర్షణీయమన్నారు. అనంతరం సుదర్శన్ ప్రవేశ పెట్టిన ప్రజావసరాల అంశాల ప్రాతిపదికన తీర్మానాలు చేసింది. గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ జనాభా 15 లక్షలకు దాదాపుగా చేరుకున్న నేపథ్యం లో ప్రస్తుతమున్న డివిజన్ల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉంది కాబట్టి తక్షణమే ఆ ప్రక్రియ చేపట్టాలని ఎలక్షన్ కమిషన్ ద్వారా ప్రభుత్వాన్ని కోరాలని తీర్మానించింది. డివిజన్ల పునర్విభజన ,సంఖ్య పెంచడం రాజకీయ కోణంలో కాకుండా ఓటు వినియోగదారుల అభిప్రాయము, భౌగోళిక స్వరూపం శాస్త్రీయంగా ఉండే విధంగా ఉండాలని ఎలెక్షన్ కమీషన్ ద్వారా ప్రభుత్వాన్ని కోరాలని తీర్మానించింది. గత డివిజన్ల ఏర్పాటు పూర్తిగా అశాస్త్రీయంగా, కులాల,మతాల జనసంఖ్య,రాజకీయ గెలుపోటముల లబ్ది ఆధారంగా ఉన్నదని మెజారిటీ నగర వినియోగదారుల అభిప్రాయంగా ఉంది. ఈ అంశాలను ఎలెక్షన్ కమీషన్ కు స్వయంగా అందించడానికి త్వరలో సమన్వయ సమితి తీర్మానించింది. ముఖ్యంగా వివిధ రాజకీయ పార్టీలకు కామన్ గుర్తు కేటాయించినట్లు గానే, సుదీర్ఘ కాలంగా వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టం 1886 సవరణ చట్టం 2019 పరిధిలో, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న వివిధ జిల్లాల, రాష్ట్రాల సంఘాల కలయికతో ఏర్పడిన దక్షిణాది రాష్ట్రాల వినియోగ సంఘాల సమన్వయ సమితి కి కిడ్ తాత్కాలిక ప్రాతి పాదికన స్వతంత్ర పోటీ సభ్యులకు కేటాయించే విధంగా అన్ని డివిజన్ల గాను ఒకే గుర్తు కేటాయించాలని రాష్ట్ర ఎన్నికల కమీషన్ ను కోరాలని తీర్మానించింది. ఈ కార్యక్రమం లో సమితి ఫార్మసీ అడ్వైసర్ , తిరునగరి లక్ష్మీ నరసింహ స్వామి, ఎ. ఐ.సి. డబ్ల్యూ. సి రాష్ట్ర అధ్యక్షుడు చిలువేరు ప్రవీణ్, సమాఖ్య జిల్లా అధ్యక్షుడు మురహరి కార్తీక్, లీగల్ అడ్వైసర్లు మురారిశెట్టి యశ్వంత్ కుమార్, ఆర్.ఆనంద రావు, బండి అనిల్ కుమార్, బాలాజీ , శ్రీనివాస్ మరియు 29, 30, 31 డివిజన్ల బాధ్యులు, స్వచ్ఛంద సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్



## రేవంత్ రెడ్డిని నమ్మి ప్రజలు నష్టపోయారు
## ఎమ్మెల్యే రేవూరి 6 గ్యారంటీల బాండ్ పేపర్ అడ్రస్ లేదు..
### పరకాలను అభివృద్ధి చేసింది చల్లా ధర్మారెడ్డి
### బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలన్న కేటీఆర్

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్ అని,ఎన్నికల ముందు రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలు నెరవేర్చకుండా ప్రజలు నష్టపోయేలా రేవంత్ రెడ్డి చేశారని,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఆరు గ్యారెంటీల బాండ్ పేపరు రాసిచ్చి వాటిని అమలు చేయలేక విఫలమయ్యారని,మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వచ్చే కాంగ్రెస్ నాయకుల చొక్కా పట్టుకొని అడగాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీమంత్రి కేటీఆర్ పరకాల ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలో బస్టాండు కూడలి నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద రోడ్ షోలో కేటీఆర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తెల్లారి లేస్తే కేసీఆర్ ను తిట్టడమే తప్ప చేసింది ఏమీ లేదన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కొరవడిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల హామీ నెరవేర్చలేకపోయిందని,రేవంత్ రెడ్డిని నమ్మిన ప్రజలను నట్టేట ముంచారని అన్నారు.

"అన్న వస్త్రం కోసం వస్తే ఉన్న వస్త్రం పోయిన చందంగా" మార్పు మార్పు అన్న ప్రజలారా ఈరోజు ఆగమయ్యారా అని కేటీఆర్ ప్రజలను అడిగారు. ఏ హామీని నెరవేర్చని కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో ఓటు ఎందుకు వేయాలని రేవూరి ప్రకాష్ రెడ్డిని ఆడబిడ్డలు నిలదీయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చెల్లని 2000 నోట్లు ఇస్తారు జాగ్రత్త అన్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు ఇచ్చే డబ్బులు తీసుకొని బీఆర్ఎస్ మున్సిపల్ అభ్యర్థులకు ఓట్లు వేయాలని కేటీఆర్ ప్రజలను కోరారు. పరకాలను ఏం అభివృద్ధి చేశావని రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రజలను ఓట్లు అడగడానికి వెళుతున్నావు అని, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కెసిఆర్ ఆశీస్సులతో నిధులు తీసుకువచ్చి పరకాలలోని ప్రభుత్వ పలు నూతన భవనాల నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సంక్షేమం చేశారని కేటీఆర్ అన్నారు. పరకాల మున్సిపాలిటీలోని 22 వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో



గెలిపించాలని కేటీఆర్ పరకాల పట్టణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### రేవూరి ఏం అభివృద్ధి చేశావని ఓట్లు అడగుతున్నావు..?

మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఓట్లు అడగడానికి పరకాలలో ఏం అభివృద్ధి చేశావని ప్రజల వద్దకు వెళ్తున్నావని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రశ్నించారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గతంలో నువ్వు ఎమ్మెల్యేగా నర్సంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పి పాతాలంలోనికి తొక్కేశావ్..నర్సంపేట నియోజకవర్గంలో ఎన్ని తండాలు ఉన్నాయో నీకు తెలియదు..ఏం అభివృద్ధి చేశావో అక్కడి ప్రజలు చెబుతారని ధర్మారెడ్డి విమర్శించారు. ఇప్పుడు పరకాల అభివృద్ధి చేస్తానని,ఎంతో చరిత్ర గల పరకాలను నిర్వీర్యం చేయడానికి పూనుకున్నావని విమర్శించారు. మెగా టెక్స్ టైల్ పార్క్,పరకాల పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం, ఎమ్మార్వో కార్యాలయం,కూరగాయల మార్కెట్, వంద పడకల ఆసుపత్రి,ఆయుష్ ఆసుపత్రి, పాలిటెక్నిక్ కళాశాల, బస్తీ దావకానల నూతన భవన నిర్మాణాలకు మాజీ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో నిధులు తీసుకొచ్చి నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. పట్టణంలోని సెంట్రల్ లైటింగ్,అంబేద్కర్ సెంటర్ ప్రధాన రోడ్డు కల్వర్టు, హౌసింగ్ బోర్డు నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు నూతన బైపాస్ రోడ్డు,పట్టణంలో సిసి రోడ్లు,డ్రైనేజీ నిర్మాణాలు బిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాంలో జరిగినవే అని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ నూతన భవనాలకు రంగులు వేసి,శిలాఫలకాలు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని పులిని చూసి నక్కలు వాత పెట్టుకున్న చందంగా రేవూరి ప్రకాష్ రెడ్డి తీరు సిగ్గుచేటని విమర్శించారు. అమాయకులైన తెలంగాణ ప్రజలను ఆరు గ్యారెంటీ ల పేరుతో రేవంత్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి మోసం చేసి గద్దెనెక్కారని..అదే తెలంగాణ ప్రజలు మేల్కొని ఈ మున్సిపల్ ఎన్నికలతో పాటు రానున్న అసెంబ్లీ ఎన్నికలలో మీ భరతం పట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుతారని మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 22వార్డుల్లోని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ ఛీఫ్ విప్,మాజీ ఎమ్మెల్యే,హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్,మాజీ ఎమ్మెల్యేలు గండ్ర వెంకటరమణారెడ్డి, నన్నపనేని నరేందర్,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కొన్నాల గ్రామపంచాయతీ ముందు విద్యార్థుల తల్లిదండ్రుల నిరసన

నర్సాపూర్ (వాయిస్ టుడే) : నియోజకవర్గంలోని హత్నూర మండల పరిధిలోని కొన్యాల గ్రామలోనీ ప్రైమరీ స్కూల్ మరియు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ప్రధాన గేటు ముందు గుడాల మానయ్య కిరాణా జనరల్ స్టోర్ ఉండడంతో విద్యార్థులకు తగు ఇబ్బందులు అవుతున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు కొన్నాల గ్రామ పంచాయతీలోని కార్యదర్శి గారికి మరియు స్థానిక సర్పంచ్ గారికి విన్నవించిన పట్టించుకోకపోవడంతో సోమవారం నాడు కొన్నాల గ్రామపంచాయతీ ముందు విద్యార్థుల తల్లిదండ్రులు వాళ్ళ ఆవేదన నిరసన రూపంలో వ్యక్తం చేశారు స్కూల్ ముందు నుండి జోగిపేట్ సంగారెడ్డి మెయిన్ రోడ్ ఉండటంతో పెద్దపెద్ద భారీ వాహనాలు వెళుతుంటాయని అక్కడ కిరాణా షాప్ ఉండటంతో పిల్లలు తిను ఆహార పదార్థాలు కొనుగోలు చేయడానికి వెళ్లినచో వారికి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది అని తల్లిదండ్రులు భయాందోళనలకు గురవుతున్నారు గ్రామ కార్యదర్శి సర్పంచ్ గారు వెంటనే స్పందించి కిరాణా షాపును తొలగించి మా పిల్లలను ప్రమాదాల నుండి కాపాడాలని విజ్ఞప్తి చేశారు ఈ నిరసన కార్యక్రమంలో పలంచ రాజీవ్ గాంధీ జగ్గంపేట పోచయ్య పత్తి మహిపాల్ బడంపేట కిష్టయ్య మాదారం అశోక్ తుమ్మల సామిల్ ఏర్పుల అశోక్ పత్తి ఎల్లెందర్ కంది ఆనందం తుమ్మల ప్రేమ్ కుమార్ పిల్లల తల్లిదండ్రులు ఉన్నారు.



## కె.వై.సి.- మీ బ్యాంక్ ఖాతాను సురక్షితంగా ఉంచండి

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 9: మీ మొదటి అడుగు అనే ఇతివృత్తం తో, భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఫిబ్రవరి 9 వ తేదీ నుండి 13 వ తేదీ వరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా, ప్రతి బ్యాంక్ శాఖ తమ పరిధిలోని ఒక గ్రామంలో అవగాహన శిబిరం నిర్వహించి, ప్రజలకు కె . వై. సి. (మీ కస్టమర్ గురించి తెలుసుకోండి ) గురించి అవగాహన కల్పించాలని రిజర్వ్ బ్యాంక్ ఆదేశించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

అన్ని బ్యాంక్ శాఖలు అవగాహన శిబిరాలు నిర్వహించి, కె. వై. సి. కి అవసరం అయిన డాక్యుమెంట్లు, అవి బ్యాంక్ ఖాతా కు అనుసంధానం చేయడం వల్ల కలిగే లాభాల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. బ్యాంక్ శాఖ లేదా వినియోగ దారుల సేవా కేంద్రం ను సందర్శించిన ప్రతి కస్టమర్ ఖాతా కె. వై. సి. పరిశీలించి తగిన డాక్యుమెంట్లు సమర్పించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఇప్పుడు ఒక బ్యాంక్ లో కె.వై.సి అప్డేట్ చేయడం ద్వారా మిగిలిన అన్ని బ్యాంకులలో కె. వై.సి. అప్డేట్ చేసే వ్యవస్థ సి.కె.వై.సి. అందుబాటులోకి వచ్చింది. ఈ విధానం లో 14 అంకెల సి.కె.వై.సి. నంబర్ జారీ చేస్తారు. ఈ నంబర్ మిగిలిన అన్ని బ్యాంకులలో ఉన్న మీ ఖాతాకు అనుసంధానం చేయడం ద్వారా మీ కె.వై.సి. అప్డేట్ అవుతుంది. తిరిగి అన్ని డాక్యుమెంట్లు సమర్పించే అవసరం లేదు. 7799022129 కి కస్టమర్ రిజిస్టర్డ్ మొబైల్ నుండి మిస్డ్ కాల్ చేయడం ద్వారా తన సి . కె.వై.సి. నంబర్ సులభంగా తెలుసుకోవచ్చు. కె. వై. సి. పేరుతో ఫోన్ ద్వారా, ఆన్లైన్ లింకుల ద్వారా జరుగుతున్న మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తారు. ఇతరులు మీ ఖాతాని ఉపయోగించే అవకాశం ఇవ్వవద్దు అని, వారు చేసే మోసపూరిత లావాదేవీలకు మీరే బాధ్యులుగా ఉంటారని తెలియచేస్తున్నారు. అలా చేస్తే మీరు మనీ మ్యూల్ గా పరిగణించబడి చట్టపరమైన చర్యలు ఎదుర్కోవలసి వస్తుందని తెలియచేస్తున్నారు. మీ బ్యాంక్ ఖాతా కు సంబంధించిన వివరాలు, ఓ. టి. పి, ఏ. టి. యం. పిన్ నంబర్, నెట్ బ్యాంకింగ్ పాస్వర్డ్ ఎవరికీ తెలియనివ్వద్దు. తెలియని లింకులు నొక్కొద్దు – మోసగాళ్ళకు చిక్కొద్దు అంటూ ప్రజలకు అవగాహన కలిగిస్తున్నారు.



## గులాబీ జెండా ఎగరాలే గుంపులు కట్టి నడవాలే

### నిర్మల్ మున్సిపాలిటీ ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 9: నిర్మల్ పట్టణంలో 17,14 వార్డుల్లో ఈరోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు గడపగడపకు ప్రచారం నిర్వహించి కేసీఆర్ గారిపై ఉన్న ప్రేమను ఓటు రూపంలో చాటాలన్నారు. ప్రతీ గడపగడప కేసీఆర్ గారిని కోరుకుంటుందని, ప్రతీ ఇల్లు ఇల్లు కేసీఆర్ రావాలంటుందన్నారు. తేదీ ఫిబ్రవరి 11న ప్రతీ డబ్బాలో కేసీఆర్ గారికే ఓట్లు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి రాంకిషన్ రెడ్డి, బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ ఉన్నారు.



## కౌంటింగ్ ప్రక్రియను సజావుగా ప్రశాంతంగా నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 9: 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు గాను మైక్రో అబ్జర్వర్లు, ఆర్వోలు, ఏఆర్వోలు, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్ తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి. పాటిల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి శ్రీరామ్ పాల్గొని కౌంటింగ్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా, అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. కౌంటింగ్ సమయంలో ప్రతి దశలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని తెలిపారు.

రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేస్తూ, చిన్న తప్పిదానికైనా అవకాశం లేకుండా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్ సూపర్వైజర్లు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి, తమ బాధ్యతలను అత్యంత జాగ్రత్తగా, సమర్థవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో, చట్టబద్ధంగా, సమర్థవంతంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత కౌంటింగ్ సిబ్బందిపై ఉందని తెలిపారు.అలాగే ఓట్ల లెక్కింపు సమయంలో పూర్తి నిష్పక్షపాతత్వం, పారదర్శకతతో పాటు ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా పాటించడం అత్యంత అవసరమని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, తమ విధులను నిబద్ధతతో, బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. శిక్షణ సందర్భంగా ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని కౌంటింగ్ సిబ్బందికి సూచించారు.అంతకుముందు మాస్టర్ ట్రైనర్ పూసపాటి సాయి కృష్ణ పాల్గొని, ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన నిబంధనలు, విధి విధానాలు, చెక్ లిస్టులు, వివిధ ఫారాలు, లెక్కింపు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, లోపాలు తలెత్తకుండా పాటించాల్సిన అంశాలను సవివరంగా వివరించి కౌంటింగ్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మపురి వెంకటాద్రి పేట్ ఆరోవ వార్డ్ కౌన్సిలర్ కాంగ్రెస్ అభ్యర్థి లక్కాకుల నరహరినీ భారీ మెజార్టీతో గెలిపించాలి



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 9: నిర్మల్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో భాగంగా 6 వ వార్డ్ లోని బ్రాహ్మనపురి, వెంకటాద్రి పెట్ ప్రాంతాల్లో కాంగ్రెస్ అభ్యర్థి లక్కకుల నరహరిని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ నిర్మల్ నియోజకవర్గ బాధ్యులు కుచాడి శ్రీహరి రావ్, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాల చారి మార్కెట్ కమిటి చైర్మన్ భీమ్ రెడ్డి, వైస్ చైర్మన్ ఈటెల శీను దేవరకోట చైర్మన్ ఆమెడ శీను లు గడప గడప కు ప్రచారం చేసారు.బ్రాహ్మణపురి చౌరస్తా నుండి

వెంకటది పేట చివరి వరకు కు రోడ్డు సౌకర్యం మెరుగు పరుస్తానని అలాగే కొత్తగా 20 నుంచి 30 ఇందిరమ్మ ఇండ్లు మంజూరి ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రచారంలో వార్డ్ కు చెందిన మంగళరాపు పోశెట్టి కూన నరేందర్, కొమ్ము నరేందర్ కూన పోశెట్టి గోజ్జ సుదర్శన్, కూన పోశెట్టి,కూన ఆకుల కూనహరీష్ సత్యనారాయణ, నలం ప్రేమనాథ్, కొట్టె శేఖర్, గాజుల రవి, ఓలాత్రి నారాయణ రెడ్డి, జప విజయకుమార్ జాం నవీన్ కూన ఈశ్వర్. తదితరులు పాల్గొన్నారు





## వర్ధన్నపేట మున్సిపల్ పీఠం కాంగ్రెస్‌దే..

**ప్రజా ప్రభుత్వంతోనే శాశ్వత అభివృద్ధి సాధ్యం...**

**కేటీఆర్ పర్యటన తో గిరిజన యువతలో తీవ్ర అసంతృప్తి..**

**వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు**

హనుమకొండ జిల్లా,వాయిస్ టుడే: వర్ధన్నపేట మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి,ప్రజా శ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్.నాగరాజు స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం ముగిసిన అనంతరం వర్ధన్నపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే శాశ్వత అభివృద్ధి పనులకు చిరునామా అని ఆయన పేర్కొన్నారు. ఆనాడు ఇందిరమ్మ ఇండ్లు పేదల జీవితాల్లో శాశ్వత భద్రతను కల్పించి చరిత్రలో నిలిచిపోయినట్టే నేడు ప్రజా ప్రభుత్వం కూడా అదే ఆలోచనతో ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీలోని మొత్తం 12 వార్డులకు గాను కనీసం 10 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని, మున్సిపల్ చైర్మన్ పీఠం కూడా కాంగ్రెస్ వశం కాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఇప్పటికే అభివృద్ధి వైపే తమ తీర్పును ఇచ్చారని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ గిరిజన తండాలను నిబంధనలకు విరుద్ధంగా మున్సిపాలిటీలో విలీనం చేసి వారి జీవన విధానానికి,ఉపాధి అవకాశాలకు తీవ్ర నష్టం కలిగించారని విమర్శించారు. ఆ తండాలను తిరిగి గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజనులకు 100 శాతం ఉపాధి హామీ పనులు అందేలా చేయడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హామీ అని స్పష్టం చేశారు. ఈ హామీని అమలు చేయగల శక్తి ప్రజా ప్రభుత్వానికే ఉందని అన్నారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ విషయంలో గత ప్రభుత్వం కమిషన్ల రాజకీయాలకే పరిమితమై ప్రాజెక్టును నిలిపివేసిందని ఆరోపించారు. అయితే నేడు ప్రజా ప్రభుత్వం రైతులతో సమ్మతితో భూసేకరణను పూర్తి చేసిందని తెలిపారు. రాబోయే రెండేళ్లలో ఎయిర్‌పోర్ట్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని,దీని వల్ల వర్ధన్నపేటతో పాటు చుట్టుపక్కల గ్రామాలు అభివృద్ధి చెందుతాయని,భూముల విలువలు గణనీయంగా పెరుగుతాయని చెప్పారు. గత పదేళ్లుగా ప్రజలను నిర్లక్ష్యం చేసిన బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు ప్రజా ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తూ బద్నాం చేయాలని ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్ పర్యటన సందర్భంగా గిరిజన యువతలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైందని..శాంతి భద్రతల దృష్ట్యా తామే వారిని శాంతింపజేశామని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై జరుగుతున్న అనుచిత వ్యాఖ్యలను ప్రజలు గమనిస్తున్నారని,ప్రజా సమస్యలపై మాట్లాడకుండా వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని హితవు పలికారు. అభివృద్ధి రాజకీయాలే కాంగ్రెస్ మార్గమని..అదే ప్రజల ఆకాంక్ష అని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుడా చైర్మన్ ఇనుగల వెంకట్రామిరెడ్డి, మాజీ రాష్ట్ర టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు,నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్ రావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు,ఏనుగల్లు గ్రామ సర్పంచ్ తొర్రి పద్మ యాదవ్,సోషల్ మీడియా నాయకురాలు పద్మ,హర్ష,రాజేష్ ఖన్నా తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## మడికొండలో రోడ్డు కబ్జా.. కన్నెత్తి చూడని అధికారులు

**కబ్జాకు పాల్పడిన అధికార పార్టీ నాయకుడు,మున్సిపల్ ఉద్యోగి?**

**గ్రేటర్ మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదుచేసిన కాలనీవాసులు**

కాజీపేట, (వాయిస్ టుడే) : కాజీపేట మండలంలో ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోతోందా? సామాన్యుల కోసం కేటాయించిన రోడ్లను కూడా వదిలిపెట్టడం లేదా? అంటే అవుననే అంటున్నారు కాజీపేట 46వ డివిజన్ ఎస్సీ కాలనీ వాసులు. కాజీపేట మండలం మడికొండ ఎస్సీ కాలనీలో ప్రజల అవసరాల కోసం కేటాయించిన కమ్యూనిటీ హాల్ స్థలం మరియు కాలనీకి వెళ్లే 20 ఫీట్ల ప్రధాన రహదారి కబ్జాకు గురయ్యాయని ఎన్ని ఫిర్యాదులు చేసిన అధికారులు కనీసం కన్నెత్తి చూడని పరిస్థితుల్లో ఉన్నామని స్థానిక కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన హక్కులను కాలరాస్తూ ప్రజా ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించుకోవడంపై ప్రజలు భగ్గుమంటున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుడు వస్కుల నాగరాజు మరియు మునిసిపాలిటీ లో పనిచేస్తున్న ఆరూరి మరియమ్మ కలిసి ఈ అక్రమాలకు పాల్పడ్డారని బాధితులు పోలీస్ కమిషనరేట్ మెట్లెక్కారు. రాజకీయ పలుకుబడిని అడ్డం పెట్టుకుని పేదల స్థలాలను ఆక్రమిస్తే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా జంబవ సంఘం అధ్యక్షుడు ఆనందం హెచ్చరించారు.

**మున్సిపల్ కమిషనర్ కు విన్నపం..**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ వెంటనే జోక్యం చేసుకుని కబ్జాదారులు అక్రమించిన రోడ్డును తక్షణమే పరిశీలించి రోడ్డుపై ఉన్న నిర్మాణాలను కూల్చివేయించి రోడ్డును పునరుద్ధరించాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వస్కుల వెంకటస్వామి,వస్కుల శ్రీనివాస్, దేవేందర్, రాసమల్ల వెంకటస్వామి,బొజ్జ శ్రీను,వస్కుల శివ నాగరాజు,వస్కుల రాజు, వస్కుల రాజ్ కుమార్,అరూరి రామకృష్ణ,అరూరి అఖిల్,గడ్డం మహేందర్ ఉన్నారు.

## పోలింగ్ సందర్భంగా ప్రచార కార్యక్రమాలపై నిషేధం

**పోలింగ్,కౌంటింగ్ సందర్భంగా మద్యం దుకాణాలు మూసివేయాలి**

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరిష్**

హన్మకొండ : మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళిని అనుసరిస్తూ మున్సిపల్ ఎన్నికలు జరుగనున్న పరకాల మునిసిపల్ పరిధిలో నేటి సాయంత్రం 5 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని, ఎన్నికలు ముగిసేంత వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ స్నేహ శబరిష్ తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో పై పట్టణాలలో ఎవరు కూడా బహిరంగ ఎన్నికల ప్రచారం చేయరాదని అన్నారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ఈ నెల 9వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటల నుండి 11వ తేదీ పోలింగ్ ముగిసేంత వరకు మద్యం షాపులను,కల్లు దుకాణాలను మూసివేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను పురస్కరించుకుని ఈ నెల 13న కూడా మద్యం,కల్లు దుకాణాలు మూసివేయాలని,కౌంటింగ్ ముగిసేంత వరకు డ్రై డే అమల్లో ఉంటుందని తెలిపారు.

# విశ్వజనీన అంశాలపై పరిశోధకులు దృష్టి పెట్టాలి

**సమాజ విచ్ఛిన్నానికి కారణాలను సాహిత్యకారులు అన్వేషించాలి...**

**ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్..**


**ఓయూలో 2వ తెలుగు లిటరరీ కాంగ్రెస్...**




సికింద్రాబాద్, ఫిబ్రవరి 09 (వాయిస్ టుడే ప్రతినిధి): సాహిత్యం లేకపోతే మనిషి మానవీయ గుణాల నుంచి దూరమవుతాడని, సాహిత్యంతోనే సమాజానికి అస్తిత్వం కలుగుతుందని, సమాజ విచ్ఛిన్నానికి గల కారణాలను సాహిత్యకారులు అన్వేషించాల్సిన అవసరం ఉందని ప్రముఖ కవి, రచయిత ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ చెప్పారు. ఈ మేరకు సోమవారం ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాల వేదికగా 2 వ తెలుగు సాహిత్య మహాసభ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ.. చరిత్ర, సామాజిక శాస్త్రాలు స్థల కాలాలను రికార్డు చేస్తాయి కానీ, అస్తిత్వం, సంస్కృతి, భావోద్వేగాలను ప్రోత్సహించేది సాహిత్యమే అని వివరించారు. సాహిత్యం చాలా శక్తివంతమైనదని, అందెశ్రీ, గద్దర్ లాంటి వారిని గుర్తు చేస్తూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కి వారి సాహిత్యమే ఉపయోగపడిందన్నారు. తెలంగాణ లిటరరీ కాంగ్రెస్ సమాజ మూలాలను కనుగొంటూ, కొత్త దృష్టికి వేదికగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు అన్ని రకాల సాహిత్యాన్నీ చదవాలని, ఏదీ నిషిద్ధం కాకూడదని, గత కాలపు సాహిత్య పరిణామాలను అధ్యయనం చేయాలని సూచించారు. విశ్వజనీన అంశాలపై దృష్టి సారించాలని సూచించారు. ఓయూ విసి ప్రొఫెసర్ కుమార్ మాట్లాడుతూ.. తెలుగు కేవలం సంభాషణ భాష మాత్రమే కాదు, అది ఒక సంస్కృతి, జీవన శైలి అని అన్నారు. టెక్నాలజీని వినియోగించి తెలుగు భాష అభివృద్ధికి కృషి చేయవచ్చని తెలిపారు. నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, స్పీచ్-టు-టెక్స్ట్ వంటి ఏఐ ప్రక్రియల్లో తెలుగు భాషకు విస్తృత స్కోప్ ఉందన్నారు. మహారాష్ట్రలో ఇంజినీరింగ్ విద్య మరాఠీలో పూర్తి చేసి విజయవంతమైన ఉదాహరణలు ఉన్నాయని చెప్పారు. డిజిటల్ కంటెంట్ రూపకల్పన దిశగా ఈ సభ కృషి చేయాలని ఆకాంక్షించారు. యువతకు దేశాన్ని ముందుకు తీసుకెళ్లే శక్తి ఉందని, ఇలాంటి వేదికల ద్వారా వారిని ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. తెలుగు లిటరరీ కాంగ్రెస్ డైరెక్టర్, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చింతకింది కాశీం మాట్లాడుతూ.. సైన్స్ కాంగ్రెస్, హిస్టరీ కాంగ్రెస్ జరిగినట్లే తెలుగు లిటరరీ కాంగ్రెస్ కూడా జరపాలనే ఉద్దేశంతో ఈ మహాసభను ప్రారంభించామని చెప్పారు. ప్రైమరీ స్కూల్ టీచర్ల నుంచి యూనివర్సిటీ ప్రొఫెసర్ల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. క్రియేటివ్ రైటింగ్, రాయడం, చదవడం వంటి అంశాలను సిలబస్‌లో చేర్చామని, విద్యార్థులను ఆ దిశగా తీసుకెళ్లాలని అన్నారు. డిగ్రీ విద్యార్థులకు తెలుగు సిలబస్ ను మూడు సంవత్సరాలు పెట్టాలని, అలా చేస్తే వచ్చే ఫలితాలను వివరించారు. తెలుగు యూనివర్శిటీ వీసీ ప్రొఫెసర్ వెల్దండ నిత్యానంద రావు మాట్లాడుతూ.. అతి నాగరికత తోపాటు, నేటి వైజ్ఞానికత దేశాన్ని ధ్వంసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి సమాజంలో తరాలమధ్య అంతరాలహ కొనసాగుతూ సంఘర్షణ వాతావరణం ఉందన్నారు. వంటింటి ఆహారంతోనే ఆరోగ్యం, అది లేకపోతే అనారోగ్యం అని అన్నారు. నేటి తరం పిల్లలకు గౌరవ మర్యాదలు నేర్పాలని, ఏకాంతం నుంచి బయట పడేందుకు వాట్సాప్ లాంటి సాధనాలు ఉపయోగిస్తారు కానీ, మానవ సంబంధాలను పెంచుకోవడం లేదన్నారు.

తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ ఫ్యాకల్టీ డీన్ ప్రొఫెసర్ లావణ్య మాట్లాడుతూ.. గతంలో ఇజాలకు ఎక్కువ స్థానం ఉండేదని, ఇప్పుడు స్వతంత్ర వ్యక్తీకరణకు చోటు దక్కుతోందని తెలిపారు. గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ చైర్మన్ కల్వల విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. అమెరికా లో కూడా తెలుగు భాషను కాపాడుకుంటూ.. 40 దేశాల్లో భాషను విస్తరించేందుకు కమిటీ వేశామన్నారు. తెలుగు సంపద సలహాదారు.. డాక్టర్ రేమిళ్ల మూర్తి మాట్లాడుతూ.. భాషా సాహిత్యం విస్తరణకు తాము కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం లో ఓయూ తెలుగు శాఖ అధ్యక్షులు, తెలుగు లిటరరీ కాంగ్రెస్ కన్వీనర్ ప్రొఫెసర్ సాగి కమలాకర శర్మ, తెలుగు అధ్యాపకులు డాక్టర్ ఎస్ రఘు, డాక్టర్ చంద్రయ్య, తెలంగాణ రాష్ట్రం తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న వివిధ యూనివర్సిటీల తెలుగు అధ్యాపకులు, పరిశోదకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రీఛార్జ్ పేరుతో 2. లక్షలు మాయం



మహబూబ్నగర్ జిల్లా ఫిబ్రవరి 9 (వాయిస్ టుడే) : జడ్చర్ల /మిడ్జిల్ మండలానికి చెందిన ఓ వ్యక్తి డీటీహెచ్ రీఛార్జ్ కోసం గూగుల్లో కస్టమర్ కేర్ నంబర్ వెతకగా, సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడ్డాడు. వారి సూచనలతో ఫోన్ హ్యాక్ అయి, అకౌంట్ నుంచి రూ.2 లక్షలు పోయాయి. బాధితుడు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. గుర్తుతెలియని లింకులు, నంబర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి ఫోన్ పే గూగుల్ పే లింకులను ఓటీపీలను ఇతర వ్యక్తులకు షేర్ చేయరాదని పోలీసులు తెలిపారు.

## మహాశివరాత్రి ప్రయాణికులకు బస్సులు నిలిపి స్థలాన్ని పరిశీలించారు

**ఆర్టీసీ రీజినల్ మేనేజర్ విజయ్ భాస్కర్**



ఝరాసంగం ఫిబ్రవరి 09 (వాయిస్ టుడే): ఝరాసంగం మహాశివరాత్రి సందర్భంగా జహీరాబాద్ డిపో నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు రీజినల్ మేనేజర్ పేర్కొన్నారు జహీరాబాద్ నుండి ఝరాసంగం పది ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు మరియు మహాశివరాత్రి సందర్భంగా భక్తుల రద్దీకి అనుగుణంగా బస్సులు నడిపే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఝరాసంగం లో బస్సులు నిలిపే స్థలాన్ని పరిశీలించారు. ఈ బస్సులు 15.02.2026 నుండి 17.02.2026 వరకు ఈ యొక్క ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. ప్రయాణికులకు ఏ ఇబ్బందులు కలగకుండా చూడాలని డిపో మేనేజర్ గారికి సూచించారు రీజినల్ మేనేజర్ తో పాటు డిపో మేనేజర్ టి స్వామి గారు మరియు బస్టాండ్ కంట్రోలర్ శ్రీనివాస్ గారు పాల్గొన్నారు.




## జహీరాబాద్‌లో రోడ్ షోలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమా శాఖ మంత్రి మహమ్మద్ అజారోద్దీన్

ఝరాసంగం ఫిబ్రవరి 09(వాయిస్ టుడే) : జహీరాబాద్ పట్టణంలో ఈరోజు మునిసిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా భారీ ర్యాలీ నిర్వహించి కార్నర్ మీటింగ్ లో మాట్లాడం జరిగింది..ఈ సందర్భంగా మాజీ మంత్రి డా ఏ.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాలలో జహీరాబాద్ పట్టణం అభివృద్ధిలో వెనక్కు వెళ్లింది కనుక ఇప్పుడు అధికారంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి గారి ప్రజాపాలన ప్రభుత్వం ఉన్నందువల్ల జహీరాబాద్ మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగే అవకాశం ఉంది. జహీరాబాద్ మున్సిపాలిటీలోని ప్రధాన సమస్య పేదవారికి ఇండ్లు లేకపోవడం వారి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని,ఇండ్ల స్థలాలు ఇవ్వడమే కాకుండా అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి తీరుతామని అన్నారు..మరియు ఎవరికీ ఎం అవరసం ఉన్నా మీరు గెలిపించిన వార్డు సభ్యులతో మీ సమస్యలకు పరిష్కారం చూపెట్టి మన నగరాలను అభివృద్ధి చేసుకుందాం..అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తే మాత్రమే జహీరాబాద్ పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని కనుక వేరే ఇతర పార్టీలకు ఓటు వేసి మీ అభివృద్ధిని అడ్డుకోవద్దని మీ మీ ప్రాంత అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ చేతుల్లోనే ఉంది అని కనుక చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ప్రతి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించి మున్సిపల్ కౌన్సిల్ ను ఏర్పాటు చేసి జహీరాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి చేసుకోవలని వారు తెలిపారు ..ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు, మాజీ ఇండస్ట్రియల్ ఛైర్మెన్ తన్వీర్ , కాంగ్రెస్ నాయకులు ఉజ్వల్ రెడ్డి ,మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# హుజూర్ నగర్ మున్సిపాలిటీని అత్యాద్భుతంగా అభివృద్ధి చేస్తా...

**కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి**

**అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు**

**రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



హుజూర్ నగర్ ఫిబ్రవరి 09 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 11న జరగనున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలలో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం జరుగుతుందని, హుజూర్నగర్ మున్సిపాలిటీలోని 28 వార్డులలోని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవనున్నారని హుజూర్ నగర్ మున్సిపాలిటీని అత్యాద్భుతంగా అభివృద్ధి చేస్తానని తెలంగాణ రాష్ట్ర నీ టిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న రెండవ మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా సోమవారం హుజూర్ నగర్ లోని ఐదవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని యరగాని సుష్మా మురళి ని, 6 వ వార్డ్ లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై పోటీ చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థిని శీలం నాగమణి శ్రీను, 10,17 వార్డ్ లలో కంకి కొడవలి గుర్తుపై పోటీ చేస్తున్న సిపిఐ పార్టీ అభ్యర్థులను, హస్తం గుర్తు పై పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మంత్రి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నత ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను గురించి వివరించారు. అలాగే హుజూర్ నగర్ మున్సిపాలిటీలో మిత్ర పక్షాలైన సిపిఐ, సిపిఎం కాంగ్రెస్ పార్టీల గుర్తులపై పోటీ చేస్తున్న అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి తమ వార్డుల అభ్యున్నతకై తోడ్పడాలన్నారు. హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో మంత్రి ఉత్తమ్ చేసిన అభివృద్ధిని వివరిస్తూ హుజూర్ నగర్ మున్సిపల్ పరిధిలోగల అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పట్టణ శివారులోని ఫణిగిరి రామస్వామి గట్టు వద్ద నిర్మిస్తున్న ఇందిరా మోడల్ కాలనీ లోని ఇళ్ళను త్వరలోనే పంపిణీ చేస్తామని చెప్పారు. హుజూర్ నగర్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత తనదన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. పెన్షన్లు మంజూరు చేస్తామని, డ్రైనేజీ సిసి రోడ్ల సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఐఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు ఎస్కే మన్సూర్ అలీ కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పార్టీ, సిపిఎం పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# కరాటేతో ఆత్మరక్షణ – విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది

## ఘనంగా వేములవాడలో ఉత్తర తెలంగాణ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్-2026

వేములవాడ (వాయిస్ టుడే): నేటి సమాజంలో ఆత్మరక్షణ ప్రతి ఒక్కరికీ అత్యవసరమైందని, ముఖ్యంగా విద్యార్థులు కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం ద్వారా ధైర్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని ప్రముఖులు పేర్కొన్నారు. కరాటే కేవలం పోరాట విద్య మాత్రమే కాకుండా శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, ఏకాగ్రతను పెంచి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని వారు తెలిపారు. ఓకినవ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో, వేములవాడ బీసీ సాధికారిత సంఘం సహకారంతో వేములవాడ బైపాస్ రోడ్డులోని శ్రీనివాస కళ్యాణ మండపంలో ఉత్తర తెలంగాణ 5 లెవల్ జిల్లాల ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్--2026 పోటీలు వైభవంగా నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, ప్రధాన కార్యదర్శి మాస్టర్ మన్నన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు ఉత్తర తెలంగాణకు చెందిన 12 జిల్లాల నుంచి పెద్ద ఎత్తున క్రీడాకారులు హాజరయ్యారు. తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ చైర్మన్ డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, "కరాటే విద్య శత్రువుల నుంచి మాత్రమే కాకుండా అనుకోని ప్రమాదాల నుంచి కూడా రక్షిస్తుంది. ఇది యువతలో సాహసాన్ని పెంచి జీవిత సవాళ్లను ఎదుర్కొనే శక్తిని అందిస్తుంది" అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర




అధ్యక్షులు, బీసీ సాధికారత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ, కరాటే విద్య విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్న వయసులోనే మార్షల్ ఆర్ట్స్ వైపు ప్రోత్సహించాలని సూచించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో లక్ష మందికి కరాటే శిక్షణ ఇవ్వడమే ఈ సంస్థ లక్ష్యం అని తెలిపారు. కరాటే మాస్టర్స్ సంపత్ కుమార్, వసంత్ కుమార్ మాట్లాడుతూ, కరాటే సాధన ద్వారా శరీరం చురుకుదనం పొందడంతో పాటు ప్రమాద సమయంలో తక్షణ స్పందన సామర్థ్యం పెరుగుతుందని చెప్పారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ పెంపొందించడంలో కరాటే కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఓకినవ స్పోర్ట్స్ కరాటే అకాడమీ చీఫ్ ఆర్గనైజర్ ఎం.ఏ. మన్నన్ మాట్లాడుతూ, సంస్థ స్థాపించి 35 సంవత్సరాలు పూర్తయ్యాయని, ఇప్పటివరకు సుమారు 35 వేల మందికి శిక్షణ అందించామని తెలిపారు. రాష్ట్రంలోని 20కు పైగా జిల్లాల్లో ఇన్‌స్ట్రక్టర్లు సేవలందిస్తున్నారని చెప్పారు. ఈ చాంపియన్‌షిప్‌లో 100 మంది బ్లాక్ బెల్ట్ క్రీడాకారులు పాల్గొనగా, దాదాపు 500 మందికి పైగా విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు ముఖ్య అతిథులు గోల్డ్, సిల్వర్ మెడల్స్‌తో పాటు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమ నిర్వహణకు సహకరించిన బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ప్రతాని రామకృష్ణ గౌడ్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, బీసీ జర్నలిస్ట్ జేఏసీ కన్వీనర్ కొత్త లక్ష్మణ్ పటేల్, ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జ్ పోలాస నరేందర్‌లను, వాయిస్ టుడే కోర్డినేటర్ దాదే వెంకట్ పటేల్ లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కరాటే మాస్టర్స్, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ పోటీలు ఉత్తర తెలంగాణలో క్రీడాస్ఫూర్తిని మరింత పెంచేలా విజయవంతమయ్యాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో శ్రీనివాస్, మెండయ్య, సురభి వేణుగోపాల్, రాజిరెడ్డి, జాలిల్, లింగయ్య, రమేష్ పెద్ద ఎత్తున పిల్లలు తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు







## మియాపూర్‌లో ఘనంగా మహారుద్ర చండీయాగం

**– శ్రీ హేమదుర్గమ్మ అమ్మవారి సన్నిధిలో బండి రమేష్**

**– లకుమా దేవి పుణ్యదంపతుల విశేష ఆధ్యాత్మిక కార్యక్రమం**

కూకట్ పల్లి; ఫిబ్రవరి 9(వాయిస్ టుడే): శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని సోమవారం, అష్టమి వంటి విశిష్టమైన రోజున మియాపూర్‌లోని శ్రీ హేమదుర్గమ్మ అమ్మవారి ప్రాంగణంలో మహారుద్ర చండీయాగం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ మరియు లకుమా దేవి పుణ్యదంపతులు తమ వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకుని ఈ మహారుద్ర చండీయాగాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం విశేషం. ఈ నేపథ్యంలో శ్రీ హేమదుర్గమ్మ అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు, హోమాలు, చండీయాగ కార్యక్రమాలు నిర్వహించి కుటుంబ సౌఖ్యం, సమాజ శ్రేయస్సు కోసం పుణ్యదంపతులు భగవంతుని ప్రార్థించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు పండాలని, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబానికి అందాలని, రాష్ట్రం అభివృద్ధి పథంలో దేశానికి మార్గదర్శకంగా నిలవాలని అమ్మవారిని ప్రార్థించారు. సమాజ శ్రేయస్సును ఎల్లప్పుడూ ముందుంచుకుని సేవా భావంతో ముందుకు సాగే బండి రమేష్ -- లకుమా దేవి పుణ్యదంపతులు ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నారని భక్తులు, పాల్గొన్న ప్రముఖులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, బంధుమిత్రులు పాల్గొని అమ్మవారి అనుగ్రహాన్ని పొందారు. భక్తి, ఆధ్యాత్మికతతో నిండిన వాతావరణంలో మహారుద్ర చండీయాగం అత్యంత ఘనంగా నిర్వహించారు.

## జలమండలి, రైల్వే అధికారులతో సంయుక్త తనిఖీ నిర్వహించిన ట్రాఫిక్ డిసిపి




సికింద్రాబాద్ ఫిబ్రవరి 9 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ మల్కాజ్ గిరి ట్రాఫిక్ డిసిపి రాహుల్ హెగ్డే హైదరాబాద్ నగర జలమండలి, జిహెచ్ఎంసి అధికారులు సంయుక్తంగా ఆలుగడ్డ బావి ఆర్యుబి నుండి సంగీత కూడలి వరకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.గోపాలపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో భూగర్భ నీటి లీకేజీ, ట్రాఫిక్ సంబంధించిన సమస్యల గురించి ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టి పరిష్కార మార్గాలను అన్వేషించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆలుగడ్డ బావి కూడలి వద్ద భూగర్భ డ్రైనేజీ పొంగిపొర్లడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని ప్రమాదాల బారిన పడుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ అధికారులు జలమండలి రైల్వే అధికారులతో సంయుక్తంగా తనిఖీ నిర్వహించి ప్రత్యేకంగా ఈ సమస్యపై చర్చించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ సజావుగా సాగేందుకు రహదారిపై భూగర్భ డ్రైనేజీ లీకేజీలను సరి చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి అదనపు డిప్యూటీ కమిషనర్ శ్రీమతి కె. లక్ష్మి, మల్కాజ్‌గిరి అసిస్టెంట్ కమిషనర్ శ్రీ చంద్ర శేఖర్ రెడ్డి, గోపాలపురం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముషీరాబాద్ రౌడీ షీటర్ అరెస్ట్

**పాతకక్షలతో యువకుడిపై హత్యాయత్నం...**

సికింద్రాబాద్, ఫిబ్రవరి 09 (వాయిస్ టుడే ప్రతినిధి): పాత కక్షలను మనసులో పెట్టుకొని ఒక యువకుడిపై బ్లేడు, కర్రతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ రౌడీ షీటర్ స్టీఫెన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళితే ఈ నెల 8 న పార్సిగుట్టలోని మదర్ మేరీ స్కూల్ సమీపంలో ఈ ఘటన జరిగింది. బాధితుడు సూర్య అనిల్ (25), డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. నిందితుడు స్టీఫెన్, అతని అనుచరులు రాజీ పడదామని అనిల్‌ను పిలిపించి, గొడవకు దిగారు. ఈ క్రమంలో స్టీఫెన్ తన వద్ద ఉన్న పదునైన బ్లేడుతో అనిల్ మెడపై కోయడమే కాకుండా, కర్రతో మోచేతులపై తీవ్రంగా కొట్టి రక్తగాయాలు చేశాడు. బాధితుడు అక్కడి నుండి తప్పించుకొని పోలీస్ స్టేషన్‌కు చేరుకోగా, పోలీసులు అతడిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అనంతరం పోలీసుల విచారణలో ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2024 మార్చిలో బాధితుడు అనిల్ తన పుట్టినరోజు వేడుకల కోసం నిందితుడు స్టీఫెన్ ఇంటికి వెళ్లాడు. ఆ సమయంలో స్టీఫెన్ జైలులో ఉండటంతో, అతని తండ్రితో కలిసి వేడుకలు చేసుకున్నారు. అయితే మరుసటి రోజు స్టీఫెన్ తల్లి వారించగా, అనిల్, అతని స్నేహితులు ఆమెపై బీరు సీసాతో దాడి చేశారు. ఈ ఘటనపై అప్పట్లో ముషీరాబాద్



పీఎస్‌లో కేసు నమోదైంది. తన తల్లిపై దాడి చేసినందుకు అనిల్ పై పగ పెంచుకున్న స్టీఫెన్, అతడిని అంతమొందించాలనే ఉద్దేశంతో ఈ దాడికి పాల్పడ్డాడు.

బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితుడు కొక్కు స్టీఫెన్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో మరికొందరి పాత్రపై నా దర్యాప్తు చేస్తున్నారు. సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కృష్ణమూర్తి, అదనపు డీసీపీ జె. నరసయ్య పర్యవేక్షణలో, చిలకలగూడ ఏసీపీ కె. శశాంక్ రెడ్డి నేతృత్వంలో వారాసిగూడ ఇన్‌స్పెక్టర్లు జి. రాజేందర్ గౌడ్, ఎ. పురేందర్ రెడ్డి, ఎస్సై ఎ. మల్లికార్జున్ లు ఈ కేసు పురోగతిని సాధించారు.



## ఫిబ్రవరి 24న చలో సెక్రటేరియట్

**టి జి ఎస్ ఆర్టీసీ జేఏసీ పిలుపు...**

సికింద్రాబాద్, ఫిబ్రవరి 09 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆర్టీసీ కార్మికులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కై ఫిబ్రవరి 24న చలో సెక్రటేరియట్ కు టీఎస్ఆర్టీసీ జేఏసీ పిలుపునిచ్చింది. ఈ మేరకు సోమవారం ఎంప్లాయిస్ యూనియన్ కేంద్ర కార్యాలయంలో జేఏసీ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ ఎం తామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి మౌలానా, కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, యాదగిరి లు హాజరై మాట్లాడారు. ఆర్టీసీ కార్మికులకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని రెండు సంవత్సరాలు నుండి పలు ఉద్యమాల ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి మంత్రుల దృష్టికి యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లిన హామీల అమలు కు నోచుకోలేదని ఆవేదన వెలిబుచ్చారు. ప్రధానంగా ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని యూనియన్ల పై ఆంక్షలు ఎత్తివేస్తామని 2021 వేతన సవరణ చట్టాన్ని అమలు చేస్తామని ఆర్టీసీని విస్తరిస్తామని ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఉద్యోగ భద్రత అంటే అంశాల్లో హామీలులో ఏ ఒక్కటి అమలు చేయకుండా వాటిని ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పెట్టి ఆర్టీసీ కార్మికులపై విపరీతమైన పనిభారం మోపుతుందని, రోజుకు 16 గంటలు బలవంతంగా డ్యూటీలు చేపిస్తూ కార్మికులను నడ్డి విరుస్తున్నారని, ఇంకెంతకాలం ఈ బాధలు కష్టాలు కార్మికులు అనుభవించాలని ప్రశ్నించారు కాంగ్రెస్ ప్రభుత్వం పై కార్మికుల లో రోజురోజుకీ అసంతృప్తి వ్యతిరేకత తీవ్ర రూపం దాలుస్తున్నాయని అన్నారు. కార్మిక వర్గం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎం ఎస్ యు నాయకులు సీఎం కృష్ణ, ఈయు నాయకులు జయ రాఘవులు, బాల్ రెడ్డి, బి కే యు నాయకులు బుద్ధ విశాల్, ఈ యు నాయకులు ఎం ఏ మజీద్, బి డబ్ల్యు యు నాయకులు డి రామచందర్, పాపయ్య గౌడ్, ముత్యాలు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## రామకోటి లేబర్ అడ్డా కార్మికుల సమస్యలపై స్పందించిన నాయకుడు

**– బీఆర్ఎస్ ఉద్యమ నేత ఆర్.వి. మహేందర్ కుమార్ పటేల్**

హైదరాబాద్ ; ఫిబ్రవరి 9(వాయిస్ టుడే)బీ గ్రేటర్ పరిధి నగరంలోని గోషామహల్ నియోజకవర్గం, రామకోటి గోషామహల్ నియోజకవర్గంలోని రామకోటి లేబర్ అడ్డాలో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను బీఆర్ఎస్ పార్టీ ఉద్యమ నేత ఆర్.వి. మహేందర్ కుమార్ పటేల్ ప్రత్యక్షంగా కార్మికులను కలిసి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులు తమ దైనందిన జీవనంలో ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ఐదు రూపాయల భోజనం ఏర్పాటు, సులభ్ కాంప్లెక్స్ సౌకర్యం, అలాగే లేబర్ అడ్డాలో పనిచేసే కూలీల కూలీ పెంపు వంటి కీలక అంశాలను కార్మికులు వివరించారు. కార్మికుల మాటలను శ్రద్ధగా విన్న ఆర్.వి. మహేందర్ కుమార్, వారి సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ, వాటన్నింటినీ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను త్వరితగతిన పరిష్కారం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్మికుల సంక్షేమమే తమ లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బూమేష్, అన్నయ్య, రమేష్, సాయిలు, విట్టల్, మోహన్, రామచారి, నాగరాజ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## బాలాజీ నగర్‌లో డ్రైనేజ్ సంక్షోభానికి తక్షణ ముగింపు

**కాంగ్రెస్ సీనియర్ నేత జిట్టా సునీల్ కుమార్ యాదవ్ చొరవతో సమస్య పరిష్కారం**

కూకట్ పల్లి; ఫిబ్రవరి 9(వాయిస్ టుడే)బీ కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ కాలనీలో గత రెండు రోజులుగా శ్రీ సంజీవని హనుమాన్ మందిరం సమీపంలో డ్రైనేజీ పొంగిపొర్లి భక్తులు, కాలనీవాసులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తుందని, ఈ నేపథ్యంలో కాలనీలో దుర్వాసనతో పాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిట్టా సునీల్ కుమార్ యాదవ్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.



అనంతరం సంబంధిత మున్సిపల్ అధికారులతో మాట్లాడి డ్రైనేజ్ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాల్సిందిగా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. నాయకుడి చొరవతో అధికారులు తక్షణమే స్పందించి డ్రైనేజ్ సమస్యను పూర్తిగా పరిష్కరించారు. దీంతో కాలనీలో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. సమస్యను వేగంగా పరిష్కరించినందుకు కాలనీవాసులు జిట్టా సునీల్ కుమార్ యాదవ్ కు, సంబంధిత అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
మంగళవారం 10 ఫిబ్రవరి 2026



## నిర్మల్‌లో కాషాయ జెండా ఎగరవేదం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 9: నిర్మల్ లో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో 42 స్థానాలకు గాను 32 స్థానాల్లో కాషాయ జెండా ఎగరవేస్తున్నామని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు పట్టణంలోని జయశంకర్ చౌరస్తాలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు కాషాయ జెండా ఎగరవేద్దామని ప్రజలను కోరడంతో ప్రజలు కాషా జండా ఎగరవేద్దామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు బిజెపి సీనియర్ నాయకులు నల్ల ఇంద్రకరణ్ రెడ్డి రావుల రామనాథ్ బిజెపి నాయకులు పాల్గొన్నారు



## బిజెపి రాష్ట్ర అధ్యక్షులకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 9 : నిర్మల్ జిల్లా కేంద్రానికి వచ్చిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు బిజెపి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పుష్పగుచ్చం అందించి శాలువతో సత్కరించడం స్వాగతం పలికారు సందర్భంగా జిల్లాలోని నిర్మల్ బైంసా ఖానాపూర్ మున్సిపాలిటీలో బిజెపి కైవసం చేసుకోవాలని రామచంద్ర రావు సూచించారు ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ బసవపురం లక్ష్మీనరసయ్య బిజెపి నాయకులు పాల్గొన్నారు




## ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి నిర్మల్ కలెక్టర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఫిబ్రవరి 9 : నిర్మల్ జిల్లాలోని నిర్మల్ బైంసా ఖానాపూర్ మున్సిపాలిటీలో ఎన్నికలకు బంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు ఎన్నికల నిర్వహణకు అవసరమైన యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు ఓటర్ గుర్తింపు పత్రాల పంపిణీ పూర్తయిందని ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించమన్నారు ఓటర్లు సౌకర్యవంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశామని వెల్లడించారు



## ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

### ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### మీడియా సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 9: కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం ముగియడంతో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాలతో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ డిఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ తేదీన జరగబోయే ఎన్నికలు సజావుగా జరిగేలా పోలీస్ శాఖకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు కొత్తగూడెం పట్టణ పరిధిలోని 33 డివిజన్లలో 34,000/- ల రూపాయల విలువగల 40 లీటర్ల మద్యాన్ని, 2,70,000/- రూపాయల విలువ గల 5.5 కేజీల ప్రభుత్వ నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్టర్ను ఉల్లంఘించినందుకు గాను మూడు కేసులు నమోదు చేయడం జరిగిందని,110 కేసుల్లో 258 మంది సమస్యాత్మక వ్యక్తులను బైండోవర్ చేయడం జరిగిందని వివరించారు.33 డివిజన్లలోని 41 పోలింగ్ స్థానాలలో 110 పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఇందులో 65 పోలింగ్ కేంద్రాలు సున్నితమైనవిగా,45 సాధారణ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు.ఓటర్లను ప్రలోభ్ పెట్టే విధంగా ఎవరైనా మద్యం నగదు ఇతరత్రా వస్తువులను సరఫరా చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఎవరైనా శాంతిభద్రతలకు విగాథం కలిగించేలా ప్రవర్తిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు.

# రెండు ట్రోఫీలను గెలుచుకున్న 111 ఏళ్ల జాన్ మోరిస్ ఫైర్ ఇంజిన్

## లాలాగూడ వర్క్‌షాప్ బృందాన్ని అభినందించిన రైల్వే బోర్డ్ చైర్మన్

సికింద్రాబాద్, ఫిబ్రవరి 09 (వాయిస్ టుడే ప్రతినిధి): న్యూఢిల్లీలోని నేషనల్ రైల్ మ్యూజియంలో ఉన్న దక్షిణ మధ్య రైల్వేలోని లాలాగూడ వర్క్‌షాప్ సిబ్బందిచే శ్రద్ధతో నిర్వహించబడుతున్న ప్రతిష్టాత్మకమైన పురాతన జాన్ మోరిస్ ఫైర్ ఇంజిన్, న్యూఢిల్లీలో జరిగిన 59వ స్టేట్స్‌మన్ వింటేజ్ ఒ క్లాసిక్ కార్ ర్యాలీలో రెండు ట్రోఫీలను గెలుచుకుంది. ఈ ర్యాలీ స్టేట్స్‌మన్ భవనం నుండి గ్రేటర్ నోయిడా వరకు వెళ్లి, తిరిగి జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం వరకు 90 కిలోమీటర్ల దూరం వరకు సాగింది. 1914వ సంవత్సరంలో తయారు చేయబడిన జాన్ మోరిస్ ఫైర్ ఇంజన్, ఒక విశిష్టమైన 111 సంవత్సరాల పురాతన వారసత్వ వాహనం. దీనిని వాస్తవానికి హైదరాబాద్ నగరంలో హెచ్.ఇ.హెచ్ నిజాం స్టేట్ రైల్వే ఉపయోగించేది. ఈ ఇంజిన్ ఇప్పుడు న్యూఢిల్లీలోని నేషనల్ రైల్ మ్యూజియంలో ఒక ప్రముఖ ప్రదర్శనగా ఉంచబడింది. ఈ సంవత్సరం, జాన్ మోరిస్ ఫైర్ ఇంజిన్‌ను 'ఇండియన్ ఆయిల్ హెరిటేజ్ ప్రిజర్వేషన్ ట్రోఫీ'తో సత్కరించబడింది. ఇది వింటేజ్ ర్యాలీ యొక్క సారాంశాన్ని, ప్రాముఖ్యతను తెలియజేస్తుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పురాతన వాహనానికి ప్రదానం చేయబడింది. వారసత్వ సంపదను సంరక్షించడం, నిర్వహణలో అత్యుత్తమంగా నిలిపినందుకు బ్రిటిష్ తయారీ మోటార్ కార్లను గుర్తించి 'ఆటోమోటివ్ ట్రస్ట్ బ్రిటిష్ హెరిటేజ్ ప్రిజర్వేషన్ ట్రోఫీ'ని కూడా అందుకుంది.

జాన్ మోరిస్ ఫైర్ ఇంజిన్ వెనుక కథ ఆసక్తికరంగా ఉంది. ఇది ప్రపంచంలోనే అసలైన ష్రూస్‌బరీ, ఛాలెంజర్ సాలిడ్ టైర్లతో అమర్చబడిన ఏకైక వాహనం, అగ్నిమాపక పరికరాల యొక్క అన్ని ఒరిజినల్ భాగాలతో ఇప్పటికీ ఉంది. ఇది తన అగ్నిమాపక పరికరాలలో భాగంగా అజాక్స్ గన్-మెటల్ టర్బైన్ పంపును కలిగి ఉంది. ఈ ఫైర్ ఇంజన్ ప్రపంచంలోని అత్యుత్తమ రైల్వే మ్యూజియంలలో ఒకటైన న్యూఢిల్లీలోని నేషనల్ రైల్ మ్యూజియం ప్రాంగణంలో ఉంది. అయితే, దీనికి సంబంధించిన సాధారణ నిర్వహణ పనులను చేపట్టడంలో సికింద్రాబాద్ రైల్వేలోని లాలాగూడ క్యారేజ్ వర్క్‌షాప్‌కు చెందిన సాంకేతిక సిబ్బంది బృందం నిపుణులుగా ఉన్నారు.

**లాలా గూడ క్యారేజ్ వర్క్‌షాప్ బృందాన్ని అభినందించిన రైల్వే బోర్డు చైర్మన్....**

జాన్ మోరిస్ ఫైర్ ఇంజిన్‌ను ఫిబ్రవరి 07న రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ తనిఖీ చేశారు. అసాధారణ నిర్వహణ ప్రమాణాలను పాటించినందుకు గాను దక్షిణ మధ్య రైల్వే లాలాగూడ వర్క్‌షాప్ సిబ్బందిని ఆయన అభినందించి జాన్ మోరిస్ ఫైర్ ఇంజిన్‌కు రూ.




50,000 నగదు బహుమతిని ప్రకటించారు. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ లాలా గూడలోని క్యారేజ్ వర్క్‌షాప్ బృందాన్ని అభినందించారు, వారి అంకితభావ ప్రయత్నాలను ప్రశంసించారు. జాన్ మోరిస్ ఫైర్ ఇంజిన్ కోసం ఈ జోన్ జాతీయ స్థాయిలో ప్రశంసలు పొందడం గర్వించదగ్గ క్షణం అని ఆయన పేర్కొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పకడ్బందీ భద్రత ఏర్పాట్లు

**సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్రచారి..**

**అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి.**

**ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే కేసులు తప్పవు.**

**స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి.**



రాజన్న సిరిసిల్ల జిల్లా (వాయిస్ టుడే ప్రతినిధి): మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రజలు భయభ్రాంతులకు లోను కాకుండా,స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు యంత్రాంగం పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, శాంతియుత వాతావరణంలో జరిగేందకు చెక్‌పోస్టులు, వీడియో సర్వైలెన్స్ బృందాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని చెప్పారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అక్రమ మద్యం కట్టడిపై ప్రత్యేక దృష్టి సారించామని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే వారిపై పోలీస్ నిఘా నిరంతరం ఉంటుందని తెలిపారు. ఎవరైనా ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసేలా వ్యవహరించినా, డబ్బు, మద్యం లేదా ఇతర ప్రలోభాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సోమవారం 5 గంటలకు ఎన్నికల ప్రచారం ముగుస్తున్న నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని నిక్కచ్చిగా అమలు చేస్తున్నామని తెలిపారు.ప్రచార గడువు ముగిసిన తర్వాత ఎటువంటి ర్యాలీలు, సభలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ప్రజలు ఎన్నికల నియమావళిని గౌరవించి శాంతియుత ఎన్నికలకు సహకరించాలని కోరారు. ప్రచారానికి బయటి నుంచి వచ్చిన వ్యక్తులు సోమవారం సాయంత్రం ఐదు గంటలలోపు సిరిసిల్ల మున్సిపల్ పరిధిని ఖాళీ చేసి వెళ్లాల్సిందిగా ఆదేశిస్తున్నాం. సిరిసిల్ల ఓటర్లు ఉత్సాహంగా ముందుగానే పోలింగ్ స్టేషన్ చేరుకొని వాళ్ళ ఓటు హక్కు వినియోగించుకోవాల్సిందిగా కోరుతున్నాం.



## జగ్గారెడ్డి ఎన్నికల డ్రామాలు ఇక పనిచేయవు

**ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు ఇక సాగవు.. ప్రజలను మోసం చేయడం సిగ్గుచేటు**

**విలేకరుల సమావేశంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తీవ్ర ఆరోపణలు**

(వాయిస్ టుడే సంగారెడ్డి జిల్లా ప్రతినిదిధ) ఎన్నికలు రాగానే జగ్గారెడ్డికి సంగారెడ్డి, సదాశివపేట ప్రజలు గుర్తుకు రావడం రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విమర్శించారు. సోమవారం సంగారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఉచిత వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేయడం, కుటుంబ సభ్యులంతా ప్రచారంలోకి దిగడం జగ్గారెడ్డికి అలవాటుగా మారిందన్నారు. కానీ ఎన్నికలు పూర్తయ్యాక ప్రజలకు ఆయన కనిపించరని విమర్శించారు. ప్రజలను వినోదంతో మభ్యపెట్టే ప్రయత్నాలు ఇక సాగవని, సంగారెడ్డి--సదాశివపేట ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. ఎన్నికలప్పుడే కాదు, ఎప్పుడూ ప్రజల మధ్య ఉండే నాయకత్వమే కావాలని, సమావేశాల్లో చెప్పే మాటలన్నీ అబద్ధాల పుట్టగా మారాయని ఆరోపించారు. సదాశివపేటలో ప్లాట్లు ఇస్తామంటూ గాల్లో మాటలు చెబుతున్నారని, నిజంగా దమ్ముంటే మంత్రి, కలెక్టర్‌తో కలిసి అధికారిక ప్రకటన చేయాలని సవాల్ విసిరారు. సర్టిఫికెట్లు ఫేక్ అని అధికారులే చెబుతున్నా మళ్లీ ప్రజలను మోసం చేయడం సిగ్గుచేటని అన్నారు. పేదలు, బడుగు-బలహీన వర్గాలకు నిజంగా లాభం చేకూరితే తామే ముందుగా సంతోషిస్తామని తెలిపారు. నీతి, నిజాయతీ లేని నాయకత్వాన్ని పక్కనపెట్టి ప్రజల కోసం నిజంగా పనిచేసే నాయకులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో టీఎన్జీవోస్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్, సీడీసీ మాజీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి కడవేర్గు రాజనర్సు, నంగునూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే సదాశివపేట అభివృద్ధికి బాట

**- వార్డుకు రూ.8 కోట్లు చొప్పున, మొత్తం రూ.208 కోట్లు తీసుకొస్తా**

**- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

(వాయిస్ టుడే సంగారెడ్డి జిల్లా ప్రతినిధి) : సదాశివపేట మున్సిపాలిటీలోని 26 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే, ప్రతి వార్డుకు రూ.8 కోట్ల చొప్పున సీఎం రేవంత్ రెడ్డి వద్దకు వెళ్లి మొత్తం రూ.208 కోట్లు మంజూరు చేయించి సదాశివపేట పట్టణాభివృద్ధి చేపిస్తానని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద స్థానిక ప్రజలతో ముఖాముఖి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల అభిప్రాయాలు, సమస్యలు, అభ్యర్థనలు విన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నా లేకున్నా ప్రజలకు పనులు చేసి పెట్టడం తన బాధ్యత అని స్పష్టం చేశారు. 2013లో సదాశివపేట పట్టణంలోని నిరుపేదలకు 5,500 ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చానని గుర్తు చేసిన జగ్గారెడ్డి, అయితే అప్పటి స్థానిక నాయకులు పోలీసులను పెట్టి పేదలను తమ స్థలాల్లోకి రానివ్వకుండా తరిమేశారని ఆరోపించారు. ఆ 5,500 మందితో పాటు ప్రస్తుతం కిరాయి ఇళ్లలో నివసిస్తున్న వారికి కూడా ఇంటి స్థలాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. రూ.150 కోట్ల వ్యయంతో రెండేళ్లలో సదాశివపేట మున్సిపాలిటీకి మంజీరా నీటిని అందిస్తానని, పట్టణం మధ్యలోని పాత ప్రభుత్వాసుపత్రి వద్ద అందరికీ అందుబాటులో ఉండేలా కొత్త భవనం నిర్మిస్తామని తెలిపారు. మహిళల కోరిక మేరకు పిల్లలు, యువత కోసం స్విమ్మింగ్ పూల్, స్టేడియం కూడా నిర్మిస్తామని ప్రకటించారు. పదేళ్ల పాటు కేసీఆర్ సీఎంగా, హరీష్ ఆర్థిక--నీటి వనరుల శాఖ మంత్రిగా పనిచేసినా సదాశివపేట మున్సిపాలిటీలో ఒక్క అభివృద్ధి పని చేయలేదని విమర్శించారు. 2014కు ముందు తాను చేసిన పనులే ఇప్పటికీ కనిపిస్తున్నాయన్నారు. అలాగే 2023 ఎన్నికల్లో తనను ఓడించేందుకు హరీష్ సంగారెడ్డికి రూ.27 కోట్లు పంపించారని జగ్గారెడ్డి ఆరోపించారు. తట్టుకోలేని కష్టంలో ఉన్నవారు తన ఇంటి తలుపు తట్టాలని, తాను ఎప్పుడూ ప్రజలకు అండగా ఉంటానని చెప్పారు. ఈ మాటలు ఓట్ల కోసం చెప్పడం కాదని, గాంధీ మహాత్ముడి విగ్రహం సాక్షిగా ఇచ్చిన హామీలన్నింటినీ తప్పకుండా నిలబెట్టుకుంటానని తెలిపారు. సదాశివపేట మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 26 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని జగ్గారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలజగ్గారెడ్డి, సీడీసీ చైర్మన్ గడీల రామ్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి ఆంజనేయులు, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా వినతిపత్రం

### మీడియా అకాడమీ చైర్మన్‌కు జడ్చర్ల జర్నలిస్ట్ సంఘం డిమాండ్లు

మహబూబ్నగర్ జిల్లా ఫిబ్రవరి 9 (వాయిస్ టుడే) జడ్చర్ల : జర్నలిస్టుల సంక్షేమం, వృత్తి భద్రతను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో జడ్చర్ల జర్నలిస్ట్ సంఘం నాయకులు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా బస్ పాస్ సౌకర్యం కల్పించాలని, ప్రతి ప్రింట్ జర్నలిస్టుకు ల్యాప్టాప్, కెమెరా, వీడియో జర్నలిస్టులకు ల్యాప్టాప్‌తో పాటు వీడియో కెమెరాలను 100 శాతం సబ్సిడీపై అందించాలని వారు డిమాండ్ చేశారు.

అలాగే అక్రిడేషన్ కార్డును ఆధారంగా చేసుకొని అన్ని టోల్ గేట్లలో ఫ్రీ టోల్ సౌకర్యం కల్పించడంతో పాటు, ప్రభుత్వ--ప్రైవేట్ అన్ని ఆసుపత్రుల్లో జర్నలిస్టులకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టులు సమాజానికి సమాచార వారధిగా పనిచేస్తున్న నేపథ్యంలో వారి సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిగణించాలని నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జడ్చర్ల నుంచి వచ్చే జర్నలిస్టులకు ప్రత్యేకంగా రెండు రోజుల శిక్షణా తరగతులు నిర్వహించి, పూర్తి స్థాయి సర్టిఫికెట్లు అందిస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల నైపుణ్యాభివృద్ధికి మీడియా అకాడమీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

Printed by Published by : Kotha Laxman on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, Editor: Kotha Laxman.